1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

శుక్రవారం | జులై 05, 2024 | www.navatelangana.com

ఇద్దరు బైకు దొంగల అరెస్టు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

ద్విచక్రవాహనం దొంగలించిన కేసులో ఇద్దర్ని అరెస్టు చేసినట్టు ఎస్సై సైదాబాబు తెలిపారు. గురువారం పట్టణకేంద్రంలో ఆయన విలేకర్లకు వివరాలు వెల్లడించారు. చిట్యాల పట్టణంలో ఉరుమడ్ల రోడ్డులో నివాసముంటున్న కాటి శంకర్ AP 34BJ 5197 నెంబరు గల ద్విచక్ర వాహనము ఎప్పటిలాగే తన ఇంటి ముందు పార్కు చేయగా మంగళవారం రాత్రి ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనం చేసినారని తెలిపారు. ఫిర్యాదుదారని దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణలో భాగంగా గురువారం హైదరాబాదుకు చెందిన ఇద్దరు పాత బైక్ దొంగలను అరెస్టు చేసి రిమాండ్‌కి పంపినట్టు తెలిపారు.

కేసీఆర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-దేవరకొండ

బీఆర్ఎస్ పార్టీ అదినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఆ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గురువారం ఎర్రవల్లి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు చేపట్టాల్సిన భవిష్యత్ కార్యాచరణ, తదితర రాజకీయ అంశాలపై మాట్లాడం జరిగిందని ఆయన తెలిపారు.



దొడ్డి కొమరయ్య ఆశయాలను సాధించాలి

- వర్ధంతి సభలో జూలకంటి రంగారెడ్డి



మిర్యాలగూడ

నవతెలంగాణ-మిర్యాలగూడ

దొడ్డి కొమరయ్య ఆశయాలను సాధించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు గురువారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో దొడ్డి కొమురయ్య 75వ వర్ధంతి నిర్వహించారు కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ భూమి,భుక్తి, విముక్తి కోసం ఆనాడు దొడ్డి కొమరయ్య వీరోచిత పోరాటం చేశారని గుర్తు చేశారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు సాగించారని చెప్పారు. అనేక వర్గ పోరాటాలు చేసి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని తెలిపారు ఆయన చూపిన మార్గాన్ని నేటి యువత ఎంచుకొని ప్రజా సమస్యలపై బలమైన పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు ముఖ్యంగా కమ్యూనిస్టు ఉద్యమంలో యువత పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని కోరారు. నిజాయితీతో ప్రజల సమస్యల కోసం పోరాడేది ఒకటే ఎర్రజెండా మాత్రమేనని ఆ ఎర్రజెండాను ఎత్తుకొని ప్రజా ఉద్యమాలను నడిపాల్సిన అవసరం యువతపై ఉందన్నారు. సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ఉద్యమాలతో అధికారులు, ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్ డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, పరశురాములు, ఎండి అంజాద్, వీరాచారి, ఊర్మిల, రమేష్, పిల్లుట్ల సైదులు, పగిడోజు రామ్మూర్తి, హరిబాబు, బాబు నాయక్, వదూద్, చారి తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండకలెక్టరేట్

తెలంగాణ సాయుధ పోరాటానికి ఆద్యుడు దొడ్డి కొమరయ్య

అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నల్గొండ కలెక్టరేట్ : తెలంగాణ సాయుధ పోరాటం అనగానే గుర్తుకు వచ్చేది దొడ్డి కొమరయ్య అని అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా గురువారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం చేసిన పోరాటం కాలక్రమేనా తెలంగాణ సాయుధ పోరాటానికి దారితీసిందని, ఈ పోరాటంలో ప్రాణాలను కోల్పోయిన దొడ్డి కొమరయ్య తెలంగాణ సాయుధ పోరాటానికి ఆద్యుడిగా నిల్చాడని అన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి డి. రాజ్యలక్ష్మి, హౌసింగ్ పీడీ, జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఇంచార్జి అధికారి రాజ్ కుమార్, కలెక్టరేట్ ఏ ఓ మోతిలాల్, ఇతర అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని దొడ్డి కొమరయ్యకు నివాళులు అర్పించారు.

తిప్పర్తి మండలంలో..



నల్లగొండకలెక్టరేట్

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తోలి అమరుడు దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా తిప్పర్తిలో నర్రా రాఘవరెడ్డి భవన్లో దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాట తొలి అమరుడు, భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం జరిగిన పోరాటంలో అసువులు భాసిన దొడ్డి కొమరయ్యకు ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ప్రశ్నించే తత్వాన్ని పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి మన్నెంబిక్షం, మండల కమిటీ సభ్యులు భీమాగాని గణేష్ , నవీన్, ఏకలవ్య, మధు, శరత్, ప్రశాంత్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు కా, దొడ్డి కొమురయ్య ప్రాణ త్యాగం వల్లనే వెట్టిచాకిరి విముక్తి పోరాటానికి నాంది పలికిందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో గురువారం స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు శీలా రాజయ్య, కత్తుల లింగస్వామి, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, అక్కెనపల్లి నాగయ్య, బండారు జనార్ధన్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల

నకిరేకల్ : దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సందర్భంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గురువారం స్థానిక అమరవీరుల స్మారక భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు .ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాచకొండ వెంకట్ గౌడ్ మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ చరిత్రలో జులై 4వ తేదీ రజాకార్లకు వ్యతిరేకంగా రైతాంగ పోరాటంలో ప్రాణాలు అర్పించిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వంటపాక వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంటెపాక కృష్ణ, చాకుంట్ల నరసింహ, ఆదిమల్ల శ్రీను, జమదగ్ని తదితరులు పాల్గొన్నారు.



నాణ్యత ఏది..?

- భూగర్భ డ్రెయినేజీ పనులు నాసిరకం
- 90 కోట్లతో అంతర్గత డ్రైనేజీ పనులు
- పట్టించుకోని పబ్లిక్ హెల్త్ అధికారులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మున్సిపాలిటీలో జరుగుతున్న అంతర్గత డ్రెయినేజీ పనుల్లో నాణ్యత కరువైంది. ప్రజల అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం నిధులను కేటాయిస్తుంటే అధికారుల నిర్లక్ష్యం కారణంగా కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు చేపడుతున్నారు.

గతంలో మున్సిపాలిటీలో భూగర్భ డ్రెయినేజీ నిర్మాణ పనులు అసంపూర్తిగా వదిలేశారు. ఇటీవల ప్రభుత్వం అసంపూర్తిగా ఉన్న నిర్మాణా పనులను పూర్తిచేసేందుకు రూ. 90 కోట్లు మంజూరు చేసింది. వీటిలో భాగంగా తాళ్ల గడ్డ, రాంనగర్ బంధం వద్ద ఉన్న రెండు ఎస్‌టిపిల వద్ద చుట్టూ ప్రహరీ నిర్మాణం నూతన మోటార్లు ఏర్పాటు, గతంలో నిర్మించిన పైప్లైన్లు మ్యాన్ హోల్ నుంచి మరో మ్యాన్ మోల్ కు పైప్లైన్ క్లీనింగ్ చేయడం భూగర్భ డ్రెయినేజీ పైపులైను లేని చోట నూతన పైపులైన్లు ఏర్పాటు, కొత్తగా మ్యాన్ హోల్స్ నిర్మాణం చేపట్టాల్సి ఉంది. కాగా ఇటీవల తాళ్లగడ్డ, చైతన్య నగర్, హౌసింగ్ బోర్డు కాలనీలో నిర్మాణ పనులు చేపట్టారు. పైపులైన్లు నిర్మాణానికి ప్రస్తుతం ఇసుక పుష్కలంగా లభిస్తుంది కానీ పైప్ లైన్లో జాయింట్‌కు సిమెంటు పనులకు రాక్ సాండ్ వాడుతున్నారని, దీనివల్ల పనుల్లో నాణ్యత లోపిస్తుందని పట్టణ ప్రజల ఆరోపిస్తున్నారు.



నాణ్యత లోపంతో పైపులైన్ పనులు

పట్టణంలో పలుచోట్ల భూగర్భ డ్రెయినేజీ పైపులైను కొత్తగా ఏర్పాటు చేస్తున్నారు. పైప్ లైన్ వేసే ముందు అడుగున సిమెంటు ఇసుక కంకరతో బెడ్ వేయాల్సి ఉంది. కానీ నేరుగా పైపులైను గాదు తీశాక డైరెక్ట్‌గా పైపులైన్లు వేస్తున్నారు. పట్టణ పరిసర ప్రాంతాల్లో ఇసుక లభ్యత పుష్కలంగా ఉన్నా కూడా అతి తక్కువ ధరకు లభిస్తున్న రాక్ సాండ్ తీసుకొచ్చి సిమెంటు నిర్మాణ పనులు చేస్తున్నారు. సిమెంటు రాక్స్ అండ్ పనులు చేపట్టడం వల్ల నాణ్యత లోపించి మున్ముందు పైప్ లైన్లు లీకేజీలు ఏర్పడితే తీవ్ర సమస్యలు ఏర్పడతాయని పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పలుచోట్ల అసంపూర్తిగా నిర్మాణాలు

పట్టణంలో పలు కాలనీలలో నూతన పైప్లైన్లు ఏర్పాటు చేసి మ్యాన్ హోల్స్ నిర్మించే కాడ భారీ గుంతలు వదిలేస్తున్నారు. ప్రధాన రోడ్ల పైన ఎటువంటి హెచ్చరికలు బోర్డులు లేకుండా భారీ గుంతలు తీసి వదిలివేయడం వల్ల వాహనదారులు రాత్రి వేళల్లో ప్రమాదాలకు గురవుతున్నారు ఈ విషయాన్ని భూగర్భ డ్రెయినేజీ పనులు చేస్తున్న పబ్లిక్ హెల్త్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేకుండా పోతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ పనులు చేపట్టిన క్రమక్రమంగా పూర్తి చేసుకుంటూ మరో పనికి వెళ్తే బాగుంటుందని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని చెపుతున్నారు. పైప్ లైన్ పనులు చేసి మ్యాన్ హోల్స్ నిర్మించేందుకు గుంతలు వదిలి వేయటం వల్ల గత వారం రోజులుగా తాళ్లగడ్డ, చైతన్య నగర్ కాలనీలలో నలుగురు ద్విచక్ర వాహనదారులు గుంతలలో పడి గాయాలపాలయ్యారు. పబ్లిక్ హెల్త్ అధికారులు ఇప్పటికైనా పనులను పర్యవేక్షణ చేసి పైపులైన్ పనులు క్రమ పద్ధతులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

పట్టించుకోని పబ్లిక్ హెల్త్ అధికారులు

పట్టణంలో చేపడుతున్న భూగర్భ డ్రెయినేజీ నిర్మాణ పనులు అన్ని పబ్లిక్ హెల్త్ అధికారుల



సమక్షంలో వారి పర్యవేక్షణలో జరగాల్సి ఉండగా అధికారులు పత్తా లేకుండా పోయారని ఆరోపణలున్నాయి. దీంతో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు చేపడుతున్నారని నాణ్యత లేకుండా చేపడుతున్న పనుల వల్ల మళ్లీ సమస్యలు ఏర్పడతాయని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. భూగర్భ డ్రెయినేజీ ఈసారి అయినా పూర్తి అవుతుందనే ప్రజల ఆశలు అవిరైపోతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పనులు నాణ్యతతో జరిగే విధంగా చర్యలు

పబ్లిక్ హెల్త్ డి ఈ మిర్యాలగూడ

మిర్యాలగూడ మున్సిపాలిటీలో అసంపూర్తిగా ఉన్న భూగర్భ డ్రెయినేజీ పూర్తి చేసేందుకు రూ.90 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధుల ద్వారా పట్టణంలో పాత పైపులైను క్లీనింగ్ చేయటంతో పాటు రెండు ఎస్టీపీలకు కాంపౌండ్ వాల్సు మోటార్ల ఏర్పాటు నూతన పైపులైన్ల పనులు చేపట్టము. పైపులైను నిర్మాణాలు మ్యాన్ హోల్స్ నిర్మాణాలు నాణ్యతతో చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటాం.

రేపు అంగన్వాడీల ధర్నా

- తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్

గౌరవాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ- నార్కట్‌పల్లి

అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్‌కు అత్యంత తక్కువ డబ్బులు చెల్లించి, జులై 24 తర్వాత ఇంటికి పంపించే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 6న కలెక్టర్ కార్యాలయం ఎదుట అంగన్వాడీల ధర్నా నిర్వహించనున్నట్లు సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులుతెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు. తుమ్మల వీరారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 65 సంవత్సరాలు పూర్తయిన అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ సుమారు 10 వేల మంది పనిచేస్తున్నారనానరు.. అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని 2023 సెప్టెంబర్ 11 నుండి అక్టోబర్ 4 వరకు రాష్ట్రంలో 24 రోజులు అంగన్వాడి ఉద్యోగులు నిరవధిక సమ్మె చేశారని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్స్ కు 2 లక్షలు హెల్పర్స్ కు 1 లక్ష పెంచుతామని, పెన్షన్ , విఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిందని, అనంతరం రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయని తెలిపారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగుల స్థితిగతులు, గత 24 రోజులు సమ్మె జరిగిన పరిస్థితి, ఆ సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు, హామీల్లో ఒకటైన రిటైర్మెంట్ బెనిఫిట్స్ గురించి కూడా వివరంగా ప్రభుత్వం ఐసీడీఎస్ మంత్రి , ఐసీడీఎస్ రాష్ట్ర అధికారుల దృష్టికి అనేకసార్లు తీసుకెళ్లినట్టుచెప్పారు.. అయినా ఈ అంశాలను పరిగణనలోకి తీసుకోక పోవడం అన్యాయమన్నారు. అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ ను ఇంటికి పంపించాలని నిర్ణయం చేయడం అత్యంత దుర్మార్గమన్నారు. అంగన్వాడీ ఉద్యోగులకు తీవ్రమైన నష్టం కలిగించే ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలి. అని డిమాండ్ చేశారు . తక్షణమే ప్రభుత్వంఅంగన్వాడీ టీచర్స్,హెల్పర్స్ కు నష్టం కలిగించే జీవో నెంబర్ 10ని రద్దు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్స్ కు 2 లక్షలు, హెల్పర్స్ కు 1 లక్ష పెంచుతూ కొత్త జీవో ను జారీ చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టనున్న ధర్నాలో అంగన్వాడీలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి చెరుకు పేద్దులు, నాయకులు చింతపల్లి బయన్న, దండు రవి తదితరులు పాల్గొన్నారు.



విద్యాసంస్థల బంద్ విజయవంతం



నల్గొండ కలెక్టరేట్

- నీట్ కుంభకోణంపై సుప్రీం కోర్టు జడ్జితో విచారణ జరిపించాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

గత మే 5న ఎంబీబీఎస్,ఇతర వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన నీట్, యూజీ 2024 ఎంట్రన్స్ లో జరిగిన పేపర్ లీకేజీ ఘటనపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని,అక్రమాలకు పాల్పడిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్.టి.ఏ) శాశ్వతంగా రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి యువజన సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో గురువారం నల్లగొండ జిల్లా వ్యాప్తంగా చేపట్టిన విద్యాసంస్థల బందు విజయవంతమైంది. ఈ సందర్భంగా ఆయా సంఘాల బాధ్యులు మల్లం మహేష్, ఇందూరు సాగర్, కమ్మంపాటి శంకర్,బరిగెల వెంకటేష్, ముదిగొండ మురళి కృష్ణ, తరుణోజు సాయి తేజ మాట్లాడుతూ..దేశంలో బీజేపీ ప్రభుత్వం పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తుందని ఆరోపించారు. నీట్ పేపర్స్ లీకేజీ వ్యవహారంలో బీజేపీ ప్రజా ప్రతినిధుల హస్తం ఉన్నదని అందుకే విచారణ చేయడానికి వెనకడుతుందని అన్నారు. నీట్ పేపర్ లీకేజీ కి బాధ్యత వహిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టి ఏ) చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వి చారి, పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి పోలె పవన్, ఎఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు గాదేపాక సూర్యతేజ, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు కమ్మం పాటి సాయి,తరుణ్, ఎన్ ఎస్ యుఐ ఐయోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ పులుసు నాగార్జున, శరత్, గురువేందర్, శ్రీకాంత్, కళ్యాణ్, పోలె వెంకట్, నవదీప్, కాముల్ల సందీప్, రావన్ తదితరులు పాల్గొన్నారు.

నీట్ స్కాం పై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో తిప్పర్తి మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన విద్యాసంస్థల బందు విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ మాజీ అధ్యక్షులు భీమగాని గణేష్, మండల కార్యదర్శి గంటేకంపు ఏకలవ్య ,యశ్వంత్, డివైఎఫ్ఐ మండల నాయకులు దొంగరి నవీన్, శివప్రసాద్, నిశ్వంత్, మధు, ప్రశాంత్, భవాని ప్రసాద్, అర్జున్, మణికంఠ, పర్శరామ్, తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : దేశవ్యాప్తంగా మెడికల్ విద్యార్థులకు నిర్వహించే ప్రవేశ పరీక్షలో జరిగిన అవకతవతకలను నిరసిస్తూ, జాతీయ పరీక్షల సమగ్రతను కాపాడాలని, కేంద్ర, రాష్ట్ర విద్యాసంస్థలలో సమస్యలు పరిష్కరించాలని గురువారం పట్టణంలోని విద్యాసంస్థల బంద్ విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి అంజన్ యాదవ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ మాట్లాడారు. నీట్, యూజీసీ-నెట్, సిఎస్ఆర్ యూజీసీ కంబైన్డ్ నెట్ అవకతవకలపై సుప్రీంకోర్టు జడ్జితో న్యాయవిచారణ జరిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి రవీందర్, ఎన్ఎస్ యుఐ నాయకులు పోడేటి సింహాద్రి, నోముల గణేష్, సందీప్, మహేష్, హేమంత్ పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : నీట్ పరీక్షలో జరిగిన అవకతవకల పైన వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించాలని , గురువారం విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి వడ్డగాని మహేష్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి జిట్ట సురేష్ ,జిట్ట. దినేష్ బొలుగురీ.శ్యామ్,మనోజ్, ధనుష్,కార్తీక్,శ్రీశైలం పాల్గొన్నారు.

మండలంలోని వెలిమినేడు, గుండ్రంపల్లి, ఏపూర్, పిట్టంపల్లి, చిన్నకాపర్తి, పెదకాపర్తి తదితర గ్రామాలలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఎన్ఎస్‌యుఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ విజయవంతం అయ్యింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ నీట్ పరీక్షలో జరిగిన లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా మంత్రి రాజీనామా చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో వెలిమినేడ్ ఎస్ఎఫ్ఐ గ్రామ శాఖ అధ్యక్షులు ఆరూరి ప్రణీత్ ,డివైఎఫ్ఐ అధ్యక్ష ,కార్యదర్శులు కూరాకుల బాబు, గోలి సాయికిరణ్, దండు పవన్, ఎన్ఎస్‌యుఐ నాయకులు కాటం గణేష్ యాదమ్ పాల్గొన్నారు.

చండూరు : గట్టుపల్ మండల కేంద్రంలో దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బంధు పిలుపులో భాగంగా కెవిపిఎస్, ఎస్ఎఫ్ఐ ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో గట్టుపల్ మండలంలో బందు విజయవంతమైంది. ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు బొట్టు శివకుమార్ మాట్లాడుతూ నీట్ పరీక్షను రద్దు చేసి, తిరిగి పరీక్షను నిర్వహించాలని, లీకేజీపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలని, రాష్ట్రాలకే పరీక్షలు నిర్వహించుకునే అధికారం కల్పించాలనే పలు డిమాండ్లతో విద్యార్థి, యువజన సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఇచ్చిన దేశవ్యాపిత విద్యా సంస్థల బంద్ విజయవంతం అయింది అన్నారు. నీట్ ప్రవేశ పరీక్షల్లో జరిగిన అవకతవకల వల్ల 24 లక్షల మంది విద్యార్థులు నష్టపోయి తీవ్ర ఆందోళనలో ఉన్నారని, ఉన్నత చదువులకోసం నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్షలు నిర్వహించడంలో ఎన్డీఏ ప్రభుత్వం గతం నుండి తీవ్రంగా విఫలమవుతున్నదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వావిళ్ళ నరసింహ, మలిగే శివ, బొట్టు శ్రీకాంత్, వల్లూరి శ్రీశైలం, యాదగిరి, జ్యోతి, మహేశ్వరి, చిలువేరు అనూష ,పూజ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : నీట్-యూజీ 2024 ఎంట్రన్స్‌లో జరిగిన పేపర్ లీకేజీ ఘటనపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని, అక్రమాలకు పాల్పడిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్.టి.ఏ) శాశ్వతంగా రద్దు చేయాలని, జాతీయ స్థాయి పరీక్ష విధానాన్ని రద్దు చేసి,రాష్ట్రాల పరిధిలోనే నిర్వహించాలని తెలంగాణ రాష్ట్రంలో బకాయిలో ఉన్న 7900 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం అఖిల భారత విద్యాసంస్థల బంద్ పిలుపులో భాగంగా మిర్యాలగూడలో ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యుఐ,డీవైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్ ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు అరిఫ్ లు మాట్లాడుతూ..దేశంలో బీజేపీ ప్రభుత్వం పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి వదూద్ ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు జగన్, టౌన్‌కార్యదర్శి నుమాన్ మిర్యాలగూడ మండల కార్యదర్శి వంశీ, అధ్యక్షుడు మనీ, నాయకులు ప్రసన్న, అనిల్, నగపుష్ప, రోమన్, ఉపేందర్ , సూర్య కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ

మునుగోడు : అఖిలపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో భారత్ బందు పిలుపునివ్వడంతో గురువారం బందు విజయవంతమైంది. మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలను ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఎన్ ఎస్ యు ఐ, డివైఎఫ్ఐ, ఏఐవైఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో బందును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కట్ట లింగస్వామి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి చాపల విప్లవకుమార్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి యాసరాని వంశి కృష్ణ, ఎస్ఎఫ్ఐ నాయకులు యాసరాణి సాయి, పాలకురి సాయి కుమార్, ఎండి సిద్ధిక్, ఏఐవైఫ్ మండల నాయకులు బండారు శంకర్, ఎన్ఎస్‌యుఐ నాయకులు తీగల శశి, భార్గవ్, ఉదయ్, మణికంఠ, శిరీష, జ్యోతి,తదితరులు పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : నీట్ పరీక్ష పేపర్ లీకేజీ ఘటనకు కేంద్ర ప్రభుత్వామే బాధ్యత వహించి,సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిచే సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ,యన్ఎస్ యుఐ మండల నాయకులు దున్న రవి,మునగాల శివ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలో నిర్వహించిన బందులో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ మండల అధ్యక్షులు భూషహరాజు, రాము, నారాయణ దాసు మహేష్, పండు, అజయ్, ఓర్సు అనిల్, మంజుల,మౌనిక, అనూష, ఆంజనేయులు, మనోజ్ తదితరులు పాలొన్నారు.

దేవరకొండ : దేశవ్యాప్తంగా కేజీ నుండి పీజీ వరకు విద్యాసంస్థల బందు పిలుపులో భాగంగా గురువారం దేవరకొండ నియోజకవర్గంలో బందు విజయవంతం అయ్యిందని ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యుఐ, యుఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు. నీట్ నెట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు నష్టపరిహారం ఇవ్వాలని, పీహెచ్డీ అడ్మిషన్ల కోసం ఇటీవల ఆమోదించిన తప్పనిసరి నెట్ స్కోర్ విధానాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు వంగూరు వెంకటేశ్వర్లు, వలమల్ల ఆంజనేయులు, బుడిగ వెంకటేష్, పానుగంటి శ్రీకాంత్ , రామావత్ లక్ష్మణ్,ఎనిమల్ల సాయి, నాయక్, శ్రీకాంత్, వంకుడవత్ కార్తీక్,కొర్ర రాహుల్, మహమ్మద్ శోభన్,భైరగి అరుణ్,ఎండీ అల్తాఫ్,చక్కని అరవింద్, జగన్, మధు, నిఖిల్, జ్యోతి, మాధవి, అంజలి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు పెద్దపీట



- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవ తెలంగాణు నార్కట్ పల్లి

మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందనీ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, గురువారం నార్కట్‌పల్లి పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మీ , షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.మండలంలో 55 చెక్కులను లబ్ధిదారులకు అందించారు.ఈ కార్యక్రమంలో యం.పి.పి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, తహసిల్దార్ ఎల్ వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి, ఎంపీటీసీ లు పాశం శ్రీనివాస్ రెడ్డి, ఉండ్రా భాగ్యమ్మ, ముత్తయ్య, చిరుమర్తి యాదయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తరుణ్ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు..

విద్యార్థినులు ప్రయోజకులు కావాలి



నవతెలంగాణ-మునగాల

ప్రభుత్వ పాఠశాలల్లో ,వసతి గృహాల్లో ప్రభుత్వం కల్పిస్తున్న విద్యావసతిని సద్వినియోగం చేసుకొని విద్యార్థినులు ప్రయోజకులు కావాలని జిఈసిఓ పూలమ్మ అన్నారు. గురువారం ఆమె మండల కేంద్రంలోని స్థానిక కస్తూర్బా గాంధీ పాఠశాల వసతి గృహాన్ని మరియు ఆదర్శ పాఠశాల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను స్వయంగా పరిశీలించారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాని విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారి సునీత రాణి, ఆదిర్ పాఠశాల ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరీ, ఉపాధ్యాయులు జ్యోతి, భూలక్ష్మి, స్వాతి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
శుక్రవారం | జులై 05, 2024 | www.navatelangana.com

మండల ప్రత్యేకాధికారిగా జగదీశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-చివ్వెంల



మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కె. జగదీశ్వర్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... మండలంలోని అన్ని స్థాయిల్లో పని చేస్తున్న అధికారులతో కలిసి గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు.మండల ప్రజా పరిషత్ కార్యాలయ అధికారులు, సిబ్బంది ఆయనను శాలువాతో సత్కరించారు. అనంతరంమండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడి ఉద్యోగుల హాజరు పట్టిలను, ఓపీ రిజిస్టర్ లను పరిశీలించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. రోగులకు అందే సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చక్రాల సంతోష్ కుమార్, కార్యాలయ సిబ్బంది, మెడికల్ ఆఫీసర్ భవాని , సిహెచ్ఓ యాదగిరి, తదితరులు ఉన్నారు.

సాయుధ పోరాట వేగుచుక్క దొడ్డి కొమరయ్య



సూర్యాపేట...

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

సాయుధ పోరాట వేగుచుక్క దొడ్డికొమరయ్య అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా రజాకార్ల సైన్యాన్ని ఎదిరించి పోరాటం చేయడంలో ముఖ్య భూమిక పోషించిన వ్యక్తి దొడ్డి కొమరయ్య అని కొనియాడారు. కడవెండి గ్రామంలో భూస్వాముల, వారి అనుచరుల ఆగడాలను ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో జరిగిన పోరాటంలో దొడ్డి కొమరయ్య అగ్రభాగంలో ఉన్నాడని పేర్కొన్నారు. ఆంధ్ర మహాసభ స్ఫూర్తితో జరుగుతున్న పోరాటాలను అణిచివేయడం కోసం విసునూరు దేశముఖ్ రామచంద్రారెడ్డి ,అతని అనుచరులు జరిపిన కాల్పుల్లో దొడ్డి కొమరయ్య అమరుడయ్యాడని తెలిపారు.దొడ్డి కొమరయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక కార్యకర్త అంకితమై పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు జె.నరసింహారావు, మేకనబోయిన శేఖర్, ఎలుగూరి గోవిందు,మేకనబోయిన సైదమ్మ కొప్పుల రజిత,వీరబోయిన రవి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు, సిపిఐఎం పట్టణ నాయకులు బత్తుల వెంకన్న, వల్లపుదాస్ సాయికుమార్,షేక్ జహంగీర్ ,మామిడి సుందరయ్య, సాంబయ్య, కోడిఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య ఆశయ స్ఫూర్తితో నేడు ఉన్న కుల వ్యవస్థ, మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజలందరూ ఐకమత్యంతో ఉద్యమించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో జరిగిన దొడ్డి కొమురయ్య 78 వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1946లో తెలంగాణ ప్రాంతంలో వెట్టికి వ్యతిరేకంగా, భూమి, భుక్తి ముక్తి పోరాటాల కొరకు నిజాం నవాబు, దొరల భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా సామాన్యులు ఆయుధం పట్టి ఎర్రజెండ నాయకత్వంలో పోరాటం చేసి చాకలి ఆయిలమ్మ భూమిపై కన్నేసిన ఇసునూర్ రామచంద్రరెడ్డికి వ్యతిరేకంగా ప్రజలందరూ కడివెండి గ్రామంలో జరిపిన ర్యాలీలో దొరల భూస్వామ్య గుండాలు జరిపిన కాల్పుల్లో మరణించిన వీరుడు కొమరయ్య



తుంగతుర్తి...

అన్నారు. ఈ కార్య్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, జిల్లా కమిటి సభ్యులు వీరబోయిన రవి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, బిక్షం, నర్సయ్య, వెంకన్న పాల్గొన్నారు.



పెన్‌పహాడ్...

జీఎంపీఎస్ ఆధ్వర్యంలో..

తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో గొల్లకురుమలు ఉద్యమించాలని గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన రవి పిలుపునిచ్చారు.దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక కుడ కుడలో జరిగిన కార్యక్రమంలో చిత్రపటానికి పూలదండ వేసి నివాళు లర్పించారు. దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు కంచుగొట్ల శ్రీనివాస్, కోడి ఎల్లయ్య, జిల్లా జిల్లా నాయకులు శ్రీకాంత్, కే సాంబయ్య, కొమ్మ జ్యోతిబస్, లొడంగి లింగయ్య, కోసుల రాములు, నరసయ్య ,రాములు, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమరయ్య జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం : ఎమ్మెల్యే

తుంగతుర్తి : తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు.దొడ్డి కొమురయ్య వర్ధంతిని పురస్కరించుకొని మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో గురువారం యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు నన్నేబోయిన సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కొమురయ్య విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన విప్లవ వీరుడు దొడ్డి కొమరయ్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పెట్ల శంకర్,రావులపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు చింతకుంట్ల ప్రభాకర్,మాజీ ఎంపిటిసి చింతకుంట్ల బాబు,మాజీ సర్పంచ్ వయ్య భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటయోధుడు తొలి అమరుడు దొడ్డి కొమరయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని శిల్పకుంట్లలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో మండల నాయకులు తొట్ల లింగయ్య శాఖ కార్యదర్శి బొజ్జ విజయ్ నాయకులు సామ సురేందర్ రెడ్డి బాణాల విజయ రెడ్డి గునిగంటి లింగయ్య గజ్జల్ల కృష్ణారెడ్డి జటంగి లింగయ్య మున్న మహేష్ కూసు ప్రవీను తొట్ల ఆనంద్ గునిగంటి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి ఆ పార్టీ మండల నాయకులు పల్లా సుదర్శన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తాటి విజయమ్మ,ఓరుగంటి అంతయ్య పాల్గొన్నారు.

తిరుమలగిరి : మున్సిపల్ కేంద్రంలోనీ తెలంగాణ చౌరస్తా వద్ద దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి జీఎంపీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిఎంపిఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య, బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్న యాదవ నవనిర్మాణ సమితి రాష్ట్ర నాయకులు బుక్కరాజు తిరుపతి, కడారి లింగయ్య, పానగంటి శీను, చేను శ్రీనివాసు, నలుగురి రమేష్, పత్తిపురం యాదగిరి, సామాజిక ఉద్యమ నాయకులు కందుకూరి ప్రవీణ్, చిత్తలూరి సోమయ్య, భిక్షం పాల్గొన్నారు.

కోదాడరూరల్: పెత్తందారి, రాజరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి ప్రజలను చైతన్యం చేసిన వ్యక్తి దొడ్డి కొమురయ్య అని ఆయన ఆశయాలు సాధించాలి అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు అన్నారు. గురువారం పట్టణంలోని సుందరయ్య భవన్లో దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సందర్భంగా సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు డాక్టర్ సూర్య నారాయణ(ప్రజావైద్యశాల) ఎన్ పాపాచారి దొడ్డి కొమరయ్య ఫోటోకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ టౌన్ కమిటీ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు దాసరి శ్రీనివాస్, సిహెచ్ భీమయ్య, జి మరియన్న, నక్క గోపి, సిహెచ్ పద్మ, గంట నాగరాజు, భూమా శ్రీను పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలో గురువారం దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యురాలు తంగెళ్ల వెంకటచంద్ర, సీఐటీయూ మండల కన్వీనర్ బండి గోపి, శాఖ సభ్యులు బిందు వెంకటేశ్వర్లు, సైదమ్మ, బొల్లేపల్లి తిరుపమ్మ లక్ష్మీ, వెంకటమ్మ, రాములమ్మ, మదర్‌సాబ్, సైదులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ టౌన్ : దొడ్డి కొమరయ్య వర్ధంతిని గురువారం పట్టణంలోని అమరవీర భవనంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, టౌన్ కార్యవర్గ సభ్యులు తుమ్మకొమ్మయోన, రేపాకుల మురళి, తురక వీరయ్య, వై. శ్రీను, పంగ వెంకటి, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, షేక్. అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : దొడ్డి కొమురయ్య వర్ధంతిని మండల పరిధిలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అమరజీవి దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సైదమ్మ జిలకర పెంటయ్య పందిరి వీరారెడ్డి వీరమ్మ భాగ్యమ్మ ప్రవీణ్ సోమయ్య విజయ్ వెంకటరమణ పాల్గొన్నారు.

మునగాల : దొడ్డి కొమరయ్య ఆశయ సాధనకు



మునగాల...

కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి,మం డల కార్యదర్శి చందా చంద్రయ్య, దేశిరెడ్డి జ్యోతి స్టాలిన్ రెడ్డి, ఎస్కే సైదా, గోపిరెడ్డి వెంకటరెడ్డి,తుమ్మ సతీష్, గురోజా, చిన్న సైదులు, కిన్నెర వెంకన్న, పాల్గొన్నారు.

ఆదర్శ నియోజకవర్గంగా కోదాడను తీర్చి దిద్దుతా

- రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-కోదాడరూరల్

కోదాడను రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం కోదాడ మున్సిపల్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్, మాజీ శాసన సభ సభ్యులు చందర్‌రావుతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కోదాడ పట్టణంలో రూ.20 కోట్లపైగా పనులకు శ్రీకారం చుట్టారు. పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం అభివృద్ధి పరిచే దిశగా రూ.8 కోట్లు మంజూరు చేసామని నిబంధనల మేరకు వెంటనే టెండర్లు పిలిచి పనులు పూర్తిచేసే కాంట్రాక్టర్‌కి పనులు అప్పగించాలని ఆదేశించారు. అలాగే రూ.6 కోట్లతో టౌన్ హాల్ నిర్మాణం, రూ.50 లక్షలతో ఖమ్మం ఎక్స్ రోడ్ జంక్షన్ అభివృద్ధి, రూ.1.1 కోట్లతో ముఖ ద్వారాలు, రూ.4.4కోట్లతో చేరువుకట్ట బజార్ నుండి అనంతగిరి రోడ్డు వరకు మేజర్ ఔట్ పాల్ డ్రాయిన్ నిర్మాణము, అదనపు ఔట్ సోర్సింగ్ శానిటరీ సిబ్బంది ప్రస్తుత స్థితి అలాగే కోదాడలో ముస్లిం కమ్యూనిటీ హాల్ స్థల పరిశీలనపై వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, మున్సిపల్ ఇంజనీర్లతో అన్ని అంశాలపై జిల్లా కలెక్టర్ తో కలసి సమీక్షించారు. తదుపరి ముస్లిం కమ్యూనిటీ హాల్ స్థల పరిశీలన చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి, అదనపు ఎస్పీ నాగేశ్వర రావు, మున్సిపల్ ఈ ఈ ప్రసాద్, వార్డు కౌన్సిలర్లు అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

అనంతగిరిలో ప్రభుత్వ కార్యాలయాలకు శంకుస్థాపనలు..

అనంతగిరి మండలంలో తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ, పోలీస్ స్టేషన్ నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్‌తో కలసి మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ కార్యాలయల నిర్మాణ పనులకు ఒక్కొక్క భవనానికి రూ. కోటి చొప్పున మూడు కోట్ల నిధులు మంజూరు చేసామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు యస్పి నాగేశ్వర రావు, ఆర్డిఓ సూర్యనారాయణ తహశీల్దార్, ఎంపీడీఓ, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

క్రైస్తవుల సమస్యలపై మంత్రి సానుకూల స్పందన..

నిన్న జరిగిన మున్సిపల్ కౌన్సిల్ మీటింగ్‌లో క్రిస్టియన్ కోఆప్షన్ సభ్యురాలు వంటపాక జానకి ఏసయ్య క్రైస్తవుల ముఖ్య సమస్యలు సమాధుల స్థలము, కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన, నిర్మాణం కోసం మంత్రి దృష్టికి తీసుకొనిరాగా మంత్రి సానుకూలంగా స్పందించి సమస్యల విషయమై తప్పక సహకారం అందిస్తామని తెలియజేశారు. మంత్రిని కలిసిన వారిలో యునైటెడ్ క్రిస్టియన్స్ అండ్ పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ ఏసయ్య ఉన్నారు.

ఎస్సీ హాస్టల్‌ను జిల్లా కలెక్టర్ సందర్శించాలి

- విద్యార్థి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి
- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి



నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ ను జిల్లా కలెక్టర్ సందర్శించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి అన్నారు. బుధవారం ఉదయం అనుమానాస్పదంగా అకస్మాత్తుగా మృతి చెందిన ఏడో తరగతి విద్యార్థి మెల్లం శ్యామ్ కుమార్ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు. గురువారం కేవీపీఎస్ జిల్లా బృందం ఆత్మకూరు (ఎస్) మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 80 మంది విద్యార్థులు చదువుతున్న ఆ హాస్టల్‌లో సరైన సౌకర్యాలు లేక పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. హాస్టల్ ఆవరణలో బాత్రూములకు పక్కన సర్కారు చెట్లు మరియు పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగి పాములు, తేళ్ల ,విష పురుగులు వచ్చే విధంగా ఆ పరిసరాలు ఉన్నాయన్నారు. ప్రహరీ గోడ వెలుపల హాస్టల్ బయట విపరీతమైన కంపచెట్లు ఉండడంతో హాస్టల్ లోపలికి పాములు వచ్చే ప్రమాదం ఉందన్నారు. సంక్షేమ హాస్టల్ లపై సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారుల పర్యవేక్షణ సక్రమంగా లేకపోవడంతో ఇలాంటి ఘటనలు జరుగు తున్నాయని వాటి మూలంగా విద్యార్థులు తమ అమూల్యమైన భవిష్యత్తును కోల్పోతున్నారని అన్నారు. విద్యార్థి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు యాతాకుల ప్రవీణ్,ములకలపల్లి రవీందర్, తాళ్లపల్లి మహేష్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

ఉండ్రుగొండ ఆలయంలో పూజలు

నవతెలంగాణ-చివ్వెంల

జ్యేష్ఠమాస శివరాత్రి సందర్భంగా మండలంలోని ఉండ్రుగొండ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణములో కొలువైయున్న శ్రీఉమామహేశ్వరస్వామికి గురువారం రుద్రాభిషేకం చేశారు. బ్రహ్మశ్రీ శివశర్మ ఆధ్వర్యంలో నమక చమకములతో రుద్రాభిషేకం జరిపించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొని పూజలు చేశారు. అనంతరం భక్తులు తీర్థప్రసాదములు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీనివాస్, శంకరాచారి, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ, జెడ్పీటీసీలకు సన్మానం

నవతెలంగాణ-మునగాల

పదవి కాలం పూర్తయిన ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలకు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీపిపి సిఇఓ శిరీష, ఎంపిడిఓ రమేష్ దీన్ దయాళ్, తాహశీల్దారు వలిగొండ ఆంజనేయులు, ఎంపీపీ ఎలకా బిందు నరేందర్ రెడ్డి, జడ్పీటీసీ దేశిరెడ్డి జ్యోతి స్టాలిన్ రెడ్డి, వైస్ ఎంపిపి కొలిశెట్టి బుచ్చి పాపయ్య సింగిల్ విండో చైర్మన్లు చందా చంద్రయ్య, కందబండ స త్యనారాయణ, తోగరు సీతారాములు పాల్గొన్నారు.

క్షయ నిర్మూలనకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు

నవతెలంగాణ-పెన్ పహాడ్

క్షయ నిర్మూలనకు వ్యాధి నిర్ధారణ పరీక్షలను మండల పరిధిలోని అనంతారం గ్రామంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్లు శ్రీనివాస్, సైదులు మాట్లాడుతూ గ్రామములో క్షయ వ్యాధిపై అవగాహన కల్పించి, నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. వర్షాకాలంలో నిలువనీటిలో దోమలు పెరిగి మలేరియా, డెంగ్యూ జ్వరాలు వచ్చే అవకాశం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నికల్ అసిస్టెంట్ ఎన్ హేమాబాయి, టీబి సూపర్వైజర్లు పిన్స్, ఏఎన్ఎం దుర్గమ్మ ఆశాలు మామిడి లక్ష్మి, సబిత, లలిత, రాధ పాల్గొన్నారు.

యువ కవికి ఘన సన్మానం

నవతెలంగాణ-మోతే

శ్రీ శ్రీ కళావేదిక సాహితి సంస్థ ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని నామవరం గ్రామానికి చెందిన యువ కవి ఉపాధ్యాయు డు చిట్యాల ఉపేందర్ ను అతర్యుద్ధము అనే శీర్షికకు గానము చేయడంతో పలువురు ఆకట్టుకుంది ఈ కవి సమ్మేళనం జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో 166వ జాతీయ శతాధిక కవి సమ్మేళనం నిర్వహించారు ఈ సమ్మేళనంలో అంతర్జాతీయ అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్ తెరాసమ్ అధ్యక్షులు కాలేశ్వరం శంకరం కన్వీనర్ రమాదేవి సూర్యాపేట సుధా బ్యాంకు మేనేజర్ పెద్దిరెడ్డి గణేష్ పాల్గొన్నారు.

మండల ప్రత్యేకాధికారిగా రాములు

నవతెలంగాణ-పెన్ పహాడ్

మండల పరిషత్ అధ్యక్షుల పదవీకాలం బుధవారంతో ముగియడంతో మండల ప్రత్యేక అధికారిగా జిల్లా సివిల్ సప్లైస్ మేనేజర్ పి రాములు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల అధికారులు ఎంపిడిఓ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో సత్కరించి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ బాణాల శ్రీనివాస్, ఎంపీఓ దొడ్డి నరేష్, ఏపీఓ రవి, సీనియర్ అసిస్టెంట్ వల్యాద్ బేగం, కంప్యూటర్ ఆపరేటర్లు శివ, మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

నీట్ పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించాలి



నవతెలంగాణ-కోదాడరూరల్

నీట్ పరీక్షను రద్దుచేసి తిరిగి నిర్వహించాలి అని పలు విద్యార్థి యువజన సంఘాల నాయకులు గురువారం అన్నారు. పట్టణంలోని విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు.. ఈ సందర్భంగా పివైఎల్, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్, పిడిఎస్యు విద్యార్థి యువజన సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి చేపూరి కొండలు, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ రవి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తమ్మనబోయిన నరేష్, పిడిఎస్‌యు డివిజన్ కార్యదర్శి వేణు, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు అనంతుల రాము, పిడిఎస్యు ఏఐఎస్ఎఫ్ నాయకులు కడారు మధు, యశ్వంత్, నరసింహారావు, సిద్ధు, చందు కుమార్ పాల్గొన్నారు.

హుజూర్ నగర్‌టౌన్ : నీట్ పరీక్ష నిర్వహణపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతం అయిందని డీవైఎఫ్ఐ, పిడిఎస్యు వైజెఎస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐజిల్లా ఉపాధ్యక్షులు మీసాల వీరబాబు, పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోతు చందర్ రావు, తెలంగాణ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ బిక్షం నాయక్, నాయకులు నాయకులు గొబ్బి అబ్రహం, శ్రీను, గోపి, సతీష్, ఉదయ్, గణేష్,నాయకులుఅశుర్, నిఖిల్, జ్యోతి, సుజాత, సైదమ్మ రేష్మ స్వాతి పాల్గొన్నారు.

తుంగతుర్తి: కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన నీట్ పరీక్షలను రద్దు చేసి వెంటనే మళ్ళీ నిర్వహించాలని తెలంగాణ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండ రాజు అన్నారు. గురువారం నియోజకవర్గ కేంద్రంలో విద్యాసంస్థల బందుకు పిలుపునిచ్చి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ ఎండి అబ్దుల్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ఎస్కే మస్తాన్, బొంకూరిరంజిత్, మరికంటి అశోక్, ఆడెపు ప్రసాద్, షేక్ పాషా, సైదులు, సందీప్ పాల్గొన్నారు.

ఆత్మకూరు ఎస్ : నీట్ పరీక్షను రద్దుచేసి పరీక్ష పేపర్ లీకేజి పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని గురువారం మండలంలోని ఏపూర్ గ్రామం లో ఎస్ఎఫ్ఐ , పీడీఎస్‌యూ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలను బంద్ చేశారు. ఈ కార్యక్రమంలో డి వై ఎఫ్ ఐ రాష్ట్ర కమిటి సభ్యులు సాన బోయిన ఉపేందర్ ఎస్ ఎఫ్ ఐ నాయకులు వరికుప్పల మహేష్, జుజ్జూరి సతీష్, వంశి, సాయి, కప్ప మనోహర్ పి డి ఎస్ యు నాయకులు చిత్తలూరి ఉదయ్ సుధగాని రాకేష్ పాల్గొన్నారు.

తాడోజు కనకమ్మకు నివాళులర్పించిన మాజీ స్పీకర్

నవతెలంగాణ-సూర్యపేట రూరల్

సూర్యాపేట జిల్లా సామిల్ అధ్యక్షుడు బీఆర్ఎస్ నాయకుడు సలేంద్ర చారి మాతృమూర్తి తాడోజు కనకమ్మ కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. గురువారం మాజీ స్పీకర్ మధుసూదనా చారి కనకమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బూర బాల సైదులు, రఫీ, నాయకులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మండల కేంద్రంలోని పలువురి ఎరువుల దుకాణాలను గురువారం జిల్లా వ్యవసాయ అధికారి జి. శ్రీధర్‌రెడ్డి ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖిలలో రైతులకు ఎరువులు ఈ పాస్ మిషన్ ద్వారా అందుతున్నాయా లేదా అని అలాగె డీలర్లు అందరూ ప్రతిరోజు ఎరువుల నిల్వలని ఈ పాస్ మిషన్ నిల్వలతో సరిపోలుస్తున్నారా అని పరిశీలించడం జరిగినది. రైతులు కూడా ఎరువుల కోనుగోలు ఆధార్ కార్డ్ ఆధారంగానే చేయాలని సూచించారు. డీలర్లు ప్రతి రోజు తప్పనిసరిగా ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల స్టాకు బోర్డు రైతులకు కనపడే విధంగా ప్రదర్శించాలని సూచించారు. అనంతరం రైతుల పంట వివరములను ఎప్పటికప్పుడు వ్యవసాయ విస్తరణ అధికారులు ఆన్లైన్ చేయాలని ఏవో లకు సూచించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, వ్యవసాయ విస్తరణ అధికారి వెంకట్ రెడ్డి, డీలర్లు ఈశ్వరయ్య, వెంకన్న, ఈశ్వర్, శ్రీనివాస్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మధ్యనే నా జీవితం

నవతెలంగాణ-సూర్యపేట రూరల్

పదవి ఉన్నా లేకున్నా ప్రజలతోనే జెడ్పీటీసీ జీడి బిక్షం అన్నారు. గురువారం సూర్యాపేట మండల పరిధిలోని టేకుమట్ల గ్రామంలో హరితహారం మొక్కలకు గుంటలు తీసే కార్యక్రమాన్ని పరిశీలించి ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు.. సూర్యాపేట మండలంలో గత ఐదు సంవత్సరాలు లలో జరిగిన అభివృద్ధికి సహకరించిన మాజీ మంత్రివర్యులు , సూర్యాపేట శాసనసభ్యులుగుంటకడ్ల జగదీశ్ రెడ్డి, మండల అధికారులకు ప్రజలకు ప్రజాప్రతినిధులకు మీడియా మిత్రులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. గురువారంతో జెడ్పీటీసీ పదవి కాలం ముగియడంతో ఉపాధి హామీ కూలీలు మొక్కను బహుకరించి ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. అనంతరం బహుకరించిన మొక్కను నాటి ప్రతి మొక్కను సంరక్షించాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది కూలీలు పాల్గొన్నారు.

హిట్ అండ్ రన్ సెక్షన్ 106 (1)ని రద్దు చేయాలి

- రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ఎం.రాంబాబు



నవతెలంగాణ-సూర్యాపేట

జూలై 1 నుండి అమల్లోకి వస్తున్న 'భారత న్యాయ సంహిత-2023' లోని హిట్ అండ్ రన్ సెక్షన్స్106 (1)ని ఉపసంహరించు కోవాలని తెలంగాణ రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్) జిల్లా కార్యదర్శి ఎం.రాంబాబు డిమాండ్ చేశారు. హిట్ అండ్ రన్ సెక్షన్స్ 106(1)అమలుకు వ్యతిరేకంగా ఆల్ ఇండియా కమిటీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక వాణిజ్య భవన్ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, కార్మికులతో కలిసి నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తక్షణమే ట్రాన్స్‌పోర్ట్ రంగంలోని ట్రేడ్ యూనియన్స్ తో చట్టం అమలు గురించి చర్చలు జరిపిన తర్వాతే చట్టం అమలు గురించి ఆలోచించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. వస్తు, ప్రజా రవాణా వ్యవస్థ లో లారీ, ఆటో, బస్సు, గూడ్స్ ట్రాక్టర్ విభాలాల్లో పని చేస్తున్న కార్మికులందరికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సట్టు యాదగిరి, జిల్లా సహాయ కార్యదర్శి దేవీడ్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు మేకన బోయిన శేఖర్, ప్రజా సంఘాల నాయకులు జె నరసింహారావు, వీరబోయిన రవి, వీర చారి, బి వీర , మస్తాన్ ఉపేందర్ పాల్గొన్నారు.

ఆగస్టు 15లోపు రెండు లక్షల రుణమాఫీ

- మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



నవతెలంగాణ-పాలకీడు

ఆగస్టు 15లోపు రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ కచ్చితంగా చేస్తున్నామని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. దేశచరిత్రలోనే ఎవరూ చేయని విధంగా రూ.31 వేల కోట్ల రుణమాఫీని రైతన్నలకు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధపడిందని స్పష్టం చేశారు. నూతనంగా ఏర్పడిన పాలకీడు మండలానికి తాను ఇచ్చిన హామీ ప్రకారం నిధులు కేటాయించి ప్రభుత్వ కార్యాలయాలకు శంకుస్థాపన చేశారు. రూ.22.73 కోట్లతో తహసిల్దార్ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఎంపీడీవో కార్యాలయం, పోలీస్ స్టేషన్, పాలకీడ్ నుండి అలంగా పురం వరకు డబల్ రోడ్డు, బెట్టి తండా నుండి శూన్య పహాడ్ వరకు మూడున్నర కోట్ల రూపాయలతో రహదారి, మూడు కోట్ల 80 లక్షలతో జాన్ పహాడ్ హై లెవెల్ బ్రిడ్జి, సింగారం నుండి రోలవారిగూడెం వరకు రహదారి, రాఘవపురం నుండి అలింగాపురం గ్రామం వరకు మెటల్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. వరకు మండల కేంద్రంలో పలు నిర్మాణాల కు రాష్ట్ర పౌరసరఫరాల, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు.అధికారంలోకి వచ్చిన 6 నెలల్లో పాలకీడు మండల అభివృద్ధికి 240 కోట్లు కేటయించామన్నరు. తనపై నమ్మకంతో ప్రతి ఎన్నికలోను బారీ మెజారిటీ కల్పించిన మండల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు .ఆగస్ట్15 లోపు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని స్పష్టం చేశారు. ఏకకాలంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ.31వేల కోట్లతో రుణమాఫీ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్, జడ్పిటిసి బుజ్జి మోతిలాల్, ఆ పార్టీ మండల అధ్యక్షుడు సుబ్బారావు, జితేందర్ రెడ్డి, తదితరులు మాట్లాడుతూ మంత్రి తమ మండల అభివృద్ధికి అందిస్తున్న సహాయ సహకారాలకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఎంపీ హెూదాలో మండల సర్వసభ్య సమావేశాలకు హాజరైన తమ నాయకుడు ఉత్తంకుమార్ రెడ్డికి అనేక స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన ఉండటం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాలతోనే ఆగకుండా భవిష్యత్తులో మరింత మండలాన్ని అభివృద్ధి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ, ఎమ్మార్వో, ఎంపీడీవో ఇతర అధికారులతో పాటు స్థానిక నాయకులు తీగల శేసిరెడ్డి, పిన్నెల్లి ఉపేందర్ రావ్, మీసాల ఉపేందర్, నీ మా నాయక్, అందే రాజు, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
శుక్రవారం | జులై 05, 2024 | www.navatelangana.com

బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని పాదయాత్ర



నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)

ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ మండలంలోని కప్రాయిపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు కర్తలతో కలిసి గురువారం కప్రాయిపల్లి నుంచి యాదగిరిగుట్ట వరకు పాదయాత్రను చేపట్టారు. ఈ సందర్భంగా పాదయాత్ర బృందం నాయకుడు సామ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో నియోజకవర్గ ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేశారన్నారు. పాదయాత్ర బృందానికి మండల కేంద్రంలో పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు నాయకులు బాజపోయిన పాపయ్య కట్టే కోల హనుమంతు, బండ ఐలయ్య తదితరులు ఘనంగా స్వాగతం పలికారు.

రామన్నపేట-అమ్మనబోలు బస్సు పునఃప్రారంభం



నవతెలంగాణ-రామన్నపేట

కరోనా కాలంలో రామన్నపేట-అమ్మనబోలు ఆర్టీసీ బస్సు రాకపోకలు నిలిచిపోగా.. గురువారం బస్సు రాకపోకలు పునఃప్రారంభం అయ్యాయి. దీంతో ఆయా గ్రామాల ప్రజలు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని కుంకుడు పాముల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు నల్ల వెంకటరెడ్డి, గ్రామ ప్రజలు బస్సుకు హారతినిచ్చి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్సును పున:ప్రారంభించాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి విన్నవించడంతో వెంటనే స్పందించిన మంత్రి వెంకట్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం తో చర్చించి బస్సును పునర్ ప్రారంభించారని ఆయన తెలిపారు.

రైతాంగానికి మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- ఆగష్టు 15 లోగా రుణమాఫీ
- రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి
- స్థానిక సంస్థల పాలకవర్గం ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న మంత్రి, ఎమ్మెల్యేలు



నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

రైతాంగానికి మేలు చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్ర ముఖ్యమంత్రి క్యాబినెట్ సమావేశంలో చెప్పిన విధంగా ఎన్ని ఆటంకాలు వచ్చినా ఆగష్టు 15 లోగా రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయడం జరుగుతుందని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి తెలిపారు. గురువారం, యాదగిరిగుట్ట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథులుగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరైనారు. ముందుగా వారు కార్యాలయ ఆవరణలో మహాత్మా గాంధీ విగ్రహానికి, తెలంగాణ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య, స్వామి వివేకానందన వర్ధంతి, విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జన్మదినం పురస్కరించుకొని వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఎంపిపి, జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచులు ప్రజాప్రతినిధులుగా బాగా పనిచేశారని సభ్యులను అభినందించారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా ఆలేరు బైపాస్ పనులు 40 కోట్లతో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పదవి ప్రజల కోసమని, ప్రజల కోసం మనమంతా పనిచేయాలని, ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా అండగా వుండాలని అన్నారు. యాదగిరిగుట్ట సంబంధించి ఆటోల సమస్యలను పరిష్కరించి ఆటోలను గుట్ట పైకి అనుమతించి ఆటో డ్రైవర్లకు జీవన భృతి కల్పించడం జరిగిందని, యాదగిరిగుట్టలో షాపులు పోయినవారికి, భూములు ఇచ్చిన వారికి న్యాయం చేయడం జరుగుతుందని, యాదగిరిగుట్ట క్షేత్రాన్ని ఇంకా అభివృద్ధి చేసి ప్రజలకు, వ్యాపారులకు సౌకర్యాలు కల్పిస్తామని, త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించి యాదగిరిగుట్ట క్షేత్ర అభివృద్ధి పనులను సమీక్షించనున్నట్లు తెలిపారు. భువనగిరి, ఆలేరు నియోజక వర్గాలకు సంబంధించి మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు సరఫంగా గురించి నిన్ననే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తేవడం జరిగిందని, సెప్టెంబరు చివరి లోగా 210 కోట్లతో ప్రతి గ్రామానికి గోదావరి నీళ్లను మిషన్ భగీరథ ద్వారా అందిస్తామని తెలిపారు. రాబోయే రెండు సంవత్సరాలలో బస్వాపూర్, గంధమల్ల పూర్తి చేస్తామని, టెండర్లను పిలవబోతున్నట్లు తెలిపారు. త్రాగునీటి, మురికి కాలువలు సంబంధించి ఏ సమస్య వచ్చినా నాకు గానీ, ప్రజాప్రతినిధులకు గానీ మెసేజీలు పంపినా అధికారుల సమన్వయంతో పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా పార్టీలకతీతంగా ప్రజలకు ప్రభుత్వానికి స్థానిక సంస్థల ప్రతినిధులు వారధిగా పనిచేశారని, జిల్లా మంత్రి నేతృత్వంలో అందరి భాగస్వామ్యంతో ఇంకా అభివృద్ధి పనులు చేసుకుందామని అన్నారు. దొడ్డి కొమురయ్య ఆశయాలు నెరవేరడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు పదవీ కాలం పూర్తి చేసుకొన్న ప్రజాప్రతినిధులందరికీ వారి పదవీ కాలంలో అనేక అభివృద్ధి పనులు చేశారని తెలియచేస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శ్రీశైలం, జడ్పిటిసి అనూరాధ, ఎంపిటిసిలు ననబోలు ప్రసన్న, కర్రె విజయ వీరయ్య, రేపాక మౌనిక, ఎడ్ల సుగుణమ్మ రాంరెడ్డి, ఎర్రపోశయ్య, కాల్నే ఐలయ్య, కొక్కలకొండ అరుణ, కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ యాకూబ్ ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరాటాన్ని పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్



నవతెలంగాణ-భువనగిరి అర్బన్

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సందర్భంగా గురువారం సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో చిత్రపటానికి జోహార్లు అర్పించి మాట్లాడారు. వీర తెలంగాణ సాయుధ పోరాట చరిత్రని నేటి విద్యార్థులకు తెలియజేసే అవసరముందన్నారు. పాఠ్య పుస్తకాల్లో చేర్చి నాటి పోరాట ఘట్టాలను, పోరాట స్ఫూర్తిని అందేటట్లు చూడాలని అన్నారు. సాయుధ రైతాంగ పోరాటాన్ని పక్కదారి పట్టిస్తూ తప్పుడు పద్ధతుల్లో బిజెపి మతోన్మాద శక్తులు మతమురంగు పూసిచరిత్రను వక్రీకరించడం మూర?త్వమనిన్నారు. చరిత్రను చరిత్ర లాగే చూడాలని దాన్ని గౌరవించడం అలవాటు చేసుకోవాలని, అలాగే నాటి పోరాట వారసత్వానికి పనికి పుచ్చుకొని కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు నాయకులు నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతూ ముందుకెళ్లాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యవర్గ సభ్యులు మాటూరి బాలరాజు , జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు, దయ్యాల నరసింహ, బండారు నరసింహ, కొండే శ్రీశైలం, అన్నం పట్ల కృష్ణ,మద్దెపురం బాల నరసింహ, మచ్చ భాస్కర్ ఈర్ల ముత్యాలు, ఎల్లంల సత్యనారాయణ, పాండు, పాక జహంగీర్, బూర్మ శ్రీశైలం, మన్నేబోయిన రాజలింగం, రాంబాబు పాల్గొన్నారు.

మండలాలకు ప్రత్యేకాధికారుల నియామకం

నవతెలంగాణ-భువనగిరి

ఈ నెల 3వ తేదిన ఎంపీటీసీల పదవీ కాలం ముగియడంతో.. మండల ప్రజాపరిషత్ పాలకమండళ్లలో స్పెషల్ అధికారులుగా ఎంపీడీఓ పైర్యాంకు అధికారులను నియమిస్తూ కలెక్టర్ హనుమంతు కే. జెండగే గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. పంచాయతీరాజ్, రెవెన్యూ విద్యా, వైద్యం, మహిళా శిశుసంక్షేమం, వెటర్నరీ, వ్యవసాయ, పరిశ్రమలు, జిల్లా ప్రణాళిక, తదితర శాఖలకు చెందిన అధికారులను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించారు. మండల పరిషత్‌లకు ఎన్నికలు జరిగి ఎంపీటీసీలుగా సభ్యులు ఎన్నికై, ఎంపీపీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులను ఎన్నుకునే వరకు మండలాల్లో ప్రత్యేక అధికారులు కొనసాగనున్నట్లు ఈ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఎంపీడీవోలకు ఒక ర్యాంక్ పైన ఉన్న జిల్లాస్థాయి అధికారులు, డిప్యూటీ డైరెక్టర్లు, ఇతర జిల్లా అధికారుల (ఇంజినీర్లు మినహా)ను పరిగణలోకి తీసుకుని ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు అప్పగించారు. అధికారులు శనివారం లేదా. సోమవారం మంచి రోజు చూసుకుని బాధ్యతలు తీసుకుకోనున్నారు.

మండలం	ప్రత్యేకఅధికారి పేరు	శాఖ
అడ్డగూడూరు	డాక్టర్ ఐలయ్య	పశు సంవర్ధక శాఖ అధికారి
ఆలేరు	కె. అనురాధ	జిల్లా వ్యవసాయశాఖ అధికారి
ఆత్మకూర్	ఎం.రాజారాం	జిల్లా మత్స్యశాఖ అధికారి
భువనగిరి	డి.విష్ణువర్ధన్‌రెడ్డి	డిప్యూటీ సీఈవో
బీబీనగర్	జి. అన్నపూర్ణ	హార్టికల్చర్ జిల్లా అధికారి
బొమ్మలరామారం	పి.జ్యోతికుమార్	భూగర్భజలాల జిల్లా అధికారి
చౌటుప్పల్	రాజేశ్వర్‌రెడ్డి	జనరల్ మేనేజర్ పరిశ్రమాలు
గుండాల	వెంకటేశ్వర్లు	జిల్లా ప్రణాళిక అధికారి
మోటకొండూర్	పి.నాగమణి	జిల్లా కో ఆపరేటివ్ అధికారి
మోత్కూర్	బి.యాదయ్య	బీసీ సంక్షేమ అధికారి
నారాయణపురం	ఎం.జైపాల్‌రెడ్డి	ఎస్సీ అభివృద్ధి అధికారి
పోచంపల్లి	కె. విద్యానగర్	ఏడీ చేనేత, జౌళి శాఖ
రాజాపేట	పి. సునంద	జిల్లా పంచాయితీ అధికారి
రామన్నపేట	రాఘావరెడ్డి	ఏడీ మైన్స్
తుర్కపల్లి	సురేష్	అదనపు డీఆర్‌డీవో
వలిగొండ	జాగన్నదారావు	ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్
యాదగిరిగుట్ట	ఏ. సభిత	జిల్లా మార్కెటింగ్ అధికారి



తుక్కాపురం ఎంపీటీసీకి సన్మానం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మండల పరిధిలోని తుక్కాపురం గ్రామ పంచాయతీ అవారణంలో స్పెషల్ ఆఫీసర్ అంబికా ఆధ్వర్యంలో తుక్కాపురం ఎంపీటీసీ రసాల మల్లేశం ఐదు సంవత్సరాలు పదవి పూర్తి చేసుకొని పదవి విరమణ చేస్తున్న సందర్భంగా వారికి తుక్కాపురం ఎంపీటీసీ పరిధి గ్రామాలు తుక్కాపురం, గౌసనగర్, ఎర్రంబెల్లి నాయకులు ప్రజలు గురువారం ఎంపీటీసీ రసాల మల్లేష్ యాదవ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, తుక్కాపురం మాజీ సర్పంచ్ నోముల పద్మ మహేందర్ రెడ్డి, గౌస్నగర్ సర్పంచ్ ఈర్ల పుష్ప కృష్ణ , మాజీ ఎంపీటీసీ నల్లమాస సత్యనారాయణ, గ్రామ సెక్రటరీ ఈ రాజు, ఎ శ్రీను, బిఆర్ఎస్ తుక్కాపురం గ్రామ శాఖ అధ్యక్షులు రాసాల శేఖర్ యాదవ్, ఉపసర్పంచ్ ముంత సత్యనారాయణ, పొచిరెడ్డి, మాజీ వార్డ్ మెంబెర్స్ జనగాం మహేష్, పాల క్రాంతి గౌడ్, సిద్దులు, గ్రామస్తులు బుచ్చిరెడ్డి, రసాల యాదయ్య, పురుషోత్తం,రసాల రాములు, రసాల శరత్, రాంరెడ్డి, నల్లమాసా కుమార్,రసాల మల్లయ్య, పిట్టల జమ్మయ్య, రాచకొండ పాండు, రసాల వెంకటేష్‌లు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిని 50 పడకలకు పెంచాలి

- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ



నవతెలంగాణ-తుర్కపల్లి

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకలకు పెంచాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) జిల్లా కార్యదర్శి బట్టిపల్లి అనురాధ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఐద్వా మండల నాయకత్వంతో కలిసి జిల్లా కార్యదర్శి భట్టుపల్లి అనురాధ హాస్పిటల్‌ని సందర్శించి మాట్లాడారు. మండల కేంద్రంలో అనేక తండాలతో కూడుకున్న ప్రాంతం ఈ ప్రాంతం ప్రజలంతా నిరుపేద కుటుంబాలకు చెందినవారు ఎక్కువ ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తుంటారు కాబట్టి వారికి మెరుగైన వైద్యం కల్పించాలని అన్నారు. మండల కేంద్రంలోని ఆసుపత్రిలో కేవలం 6 పడకల ఆసుపత్రిగా ఉన్నది దీనిని 50 పడకల ఆస్పత్రిగా పెంచాలని అదేవిధంగా ఆశా వర్కర్లు, ఏఎన్ఎంల కొరిత ఉన్నది ఆ కోరుతాను భర్తీ చేయాలని అన్ని రకాల మౌలిక వసతులను కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు ఆవుల కళమ్మ లక్ష్మి, పోచమ్మ, అనురాధ, భాగ్యమ్మ పాల్గొన్నారు.

ప్రభుత్వాలు మారినా.. రోడ్లు మారవా ?



నవతెలంగాణ-బొమ్మలరామారం

బొమ్మలరామారం నుంచి చీకటి మామిడి వెళ్లే దారిలో ఖాజీపేట సమీపంలో పెద్ద గుంత ఏర్పడింది. ఇతర గ్రామాల నుండి ఉద్యోగ నిమిత్తం పట్నం వెళ్లే ప్రధాన రహదారి, అంతేకాకుండా మండల కేంద్రానికి ప్రతిరోజు వెళ్లే అధికారులు గుంతను తప్పించుకొని పోవడం తప్ప, వరమ్మతులు చేసిన దాఖలాలు లేవు, ప్రతిరోజు వందల సంఖ్యలో వాహనాలు ఈ రహదారిపై తిరుగుతుంటాయి.గుంత వద్ద ద్విచక్ర వాహనాలు పల్టీ కొడుతున్నాయి. ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వాలు మారిన గుంతల పరిస్థితి ఇంతేనా అని పలువురు వాపోతున్నారు.

గుంతల మయంగా మారి అస్తవ్యస్తంగా తయారయ్యే..

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డు ఇంకా పూర్తిగా దెబ్బతిని మరింత అధ్వానంగా మారడంతో రోడ్డుపై ప్రయాణించాలంటేనే వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎంత మొరపెట్టుకున్నా ఎవరూ పట్టించుకోవడంలేదని చెబుతున్నారు. ఈ రోడ్డుపై ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి గుంతల మయంగా మారిన రోడ్లను బాగు చేయాలని ప్రయాణికులు ప్రజలు కోరుతున్నారు.

అధికారులు పట్టించుకోవడం లేదు: సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు

రోడ్డు గుంతలమయమై ఏండ్లు గడుస్తున్నా గానీ అధికారులు పట్టించుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ఇప్పటికి అనేక ప్రమాదాలు జరిగినయాని వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు ఆ రోడ్డుపైన చూస్తూ వెళ్తున్నారని మరమ్మత్తులు నోచుకోరని గుంతల మయమైన రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టడంలో అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు.

ఇబ్బందుల్లో వాహనదారులు : సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం

కాజీపేట బీటి రోడ్డు పై ప్రయాణం చేయాలంటే అరచేతిలో పెట్టి పోవాల్సి వస్తుందని, ఇప్పటికైనా వెంటనే బీటీ రోడ్డుకు బడ్జెట్ కేటాయించి రోడ్డును బాగు చేయాలని లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ఆందోళన చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

చేనేతకు జీవం పోయాలి

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాపోలు నరసింహా

హ్యాండ్లూమ్, టెక్స్ టైల్ అడిషనల్ డైరెక్టర్ వెంకటేశంకు వినతి

నవతెలంగాణ-రామన్నపేట

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేనేతకు, వృత్తిదారులకు, కార్మికులకు జీవం పోయాలని తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి రాపోలు నరసింహా ప్రభుత్వం కోరారు. గురువారం హైదరాబాదులోని హ్యాండ్లూమ్, టెక్స్ టైల్ అడిషనల్ డైరెక్టర్ వెంకటేశంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత సహకార సంఘాల రుణాలు, వ్యక్తి గత రుణాలు మాఫీచేయాలన్నారు. నేతన్న బీమా 59 సంవత్సరముల నుండి 65 సంవత్సరాల వరకు పెంచి అమలు చేయాలని ఆయన కోరారు. చేనేతకు పూర్వ వైభవాన్ని తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జియో ట్యాగ్ చేనేత వృత్తిలో ఉన్న అందరికి ఇవ్వలేదని, చేనేత పనిలో ఉన్న ప్రతి కార్మికునికి ఈ జియోట్యాగ్ వేయాలని, చేనేత వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న చేనేతను, చేనేత వృత్తిదారులను, కార్మికులను అన్ని విధాల కాపాడాలని ఆయన కోరారు.



విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఓల్డ్ స్టూడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జడ్పిహెచ్ఎస్ అనంతరం వారి సహకారంతో డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ వారి సౌజన్యంతో విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక సదుపాయాలు ఇతరత్రా ఏ అవసరాలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఖచ్చితంగా పాఠశాల అభివృద్ధి కోసం పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ స్టూడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎం డి సలీమ్, అసోసియేషన్ అధ్యక్షులు పక్కిరు కొండల్ రెడ్డి,గ్రామ మాజీ సర్పంచ్ బొమ్మరపు సురేష్ ,గ్రామ సెక్రెటరీ వెంకటేష్, అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఓరుగంటి రమేష్,పాఠశాల హెడ్ మాస్టర్ వెంకటేష్, పాఠశాల చైర్మన్, మాజీ వార్డ్ మెంబర్స్, విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



ప్రముఖులకు సన్మానం..
లడ్డూ ప్రసాదం అందజేత

నవతెలంగాణలి-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట ఎంపీడీవో కార్యాలయం గురువారం, రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డికి, నూతనంగా ఎన్నికైన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యలకు ఎంపీటీసీ కర్రే విజయ వీరయ్య శాలువాతో సన్మానం చేసి, యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిలడ్డు ప్రసాదం అందజేశారు.

విద్యా సంస్థల బంద్ విజయవంతం

నవతెలంగాణ-రామన్నపేట

నీట్ పరీక్ష లీకేజీ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్ తెలిపారు. 24 లక్షల మంది విద్యార్థులు రాసిన నీట్ పరిక్షను లీకేజీ చేసి వారి జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతుందని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు కంబాలపల్లి సాయి కుమార్, గట్టు నరేష్, నవిన్, నాగరాజు, ఆదిత్య పిండి గణేష్, శివ, సంతోష్, నిఖిల్ పాల్గొన్నారు.

రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు కొమరయ్య



భువనగిరి కలెక్టరేట్

- జిల్లా వ్యాప్తంగా దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి కార్యక్రమాలు

నవ తెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం కలెక్టరేటు కార్యాలయ సమావేశ మందిరంలో ఆయన చిత్ర పటానికి జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి బెన్ షాలోమ్ పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేటు పరిపాలన అధికారి జగన్మోహన ప్రసాద్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి యాదయ్య, ఎస్.సి కార్పోరేషన్ ఇడి శ్యాంసుందర్, కలెక్టరేటు సూపరింటెండెంట్ రామారావు, అధికారులు, కలెక్టరేటు సిబ్బంది పాల్గొన్నారు.

అలాగే.. మండలంలోని తాజ్పూర్ గ్రామంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తాజ్పూర్ గ్రామ మాజీ సర్పంచ్ బొమ్మరపు సురేష్. తాజా మాజీ వార్డు సభ్యులు బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు, ఉపాధక్షులు , వివిధ సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య విగ్రహం ఏర్పాటు చేయాలి: జీఎంపీఎస్

కొమురయ్య విగ్రహాన్ని భువనగిరిలో ఏర్పాటు చేయాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం భువననగిరి జగదేవపూర్ చౌరస్తాలో దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి జీఎంపియస్ ఆధ్వర్యంలో నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ మాటూరు బాలరాజు, ఉమ్మడి నల్లగొండ జిల్లా గొర్రెల పెంపకందారుల సంఘం మాజీ డైరెక్టర్ బండారు నర్సింహ్మా, జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ్మా, ఉపాధ్యక్షులు బుడమ శ్రీశైలం, సహాయ కార్యదర్శులు ఎల్లముల సత్యనారాయణ, కొండె శ్రీశైలం, మద్దెపురం బాలనర్సింహ్మా జిల్లా కమిటి సభ్యులు పాక జహంగీర్, రేకల శ్రీనివాస్, మన్నెబోయిన రాజలింగం, తెల్జూరి మల్లేష్, ఎల్లముల వెంకటేష్, గజ్జి పాండు,లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి మోహన్ నాయక్, జిల్లా అధ్యక్షులు భూక్యా సంతోష్, కడగంచి చలమంద రాజు, బండారు విక్రమ్, నల్ల మాస్ కుమార్ గౌడ్‌లు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎం) : దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు కోరేబిక్షపతి ఆత్మకూర్ కురుమ సంఘం అధ్యక్షులు మజ్జిగ రాంబాబు ఉపాధ్యక్షులు మజ్జిగ మల్లయ్య ప్రధాన కార్యదర్శి బండ శివాజీ నాయకులు కోర బీరయ్య, మజ్జిగ నరసయ్య, మలుగా క్రాంతి, కంబాలపల్లి మల్లయ్య పాల్గొన్నారు.



వలిగొండ..

వలిగొండ: దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. గురువారం మండల కేంద్రంలో దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి కార్యక్రమాన్ని సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు మెరుగు వెంకటేశంతో కలిసి కొమరయ్య చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం



తుర్కపల్లిలో..

సీనియర్ నాయకులు దొడ్డి బిక్షపతి, నాయకులు రాధారపు మల్లేశం, కొమ్ము స్వామి వేముల నాగరాజు, మొగిలిపాక యాదయ్య, నరసింహ, శంకరయ్య పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మార భవన్లో సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జి శ్రీనివాసచారి, సీనియర్ నాయకులు దొంతగాని పెద్దులు,మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి,నాయకులు పిట్ట రాములు, చాడ నరసింహ, కర్తల బిక్షం, సుదర్శన చారి,జెనిగల నరసింహ, దంతగోని అమరేందర్ ఉప్పలపల్లి బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

తుర్కపల్లి : తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ఉద్యమించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ పిలుపునిచ్చారు. దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా తుర్కపల్లి మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) పార్టీ ఆఫీసులో సిఐటియు ఐద్వా సంఘం అధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ సిపిఎం మండల సీనియర్ నాయకులు కొక్కొండ లింగయ్య తలారి మాతయ్య ఆవుల కలమ్మ సిఐటీయు మండల కన్వీనర్ తుటి వెంకటేశం సిఐటియు రాఘువేంద్ర ఆటో యూనియన్ నాయకుడు కొమ్ము ఎల్లేష్ కట్కూరి వెంకటేష్ గుండెబోయిన బలరాం వల్లపు కనకరాజు నరసింహులు రాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటికి ముగ్గురు విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-శాలిగౌరారం

శాలిగౌరారం మండలం పెర్కకొండారం గ్రామానికి చెందిన నూక భద్రయ్య కుమారుడు నూక సాయి గణేష్ ట్రిపుల్ ఐటికి ఎంపికయ్యాడు. సాయి గణేష్ పెర్కకొండారం జడ్పీ స్కూల్ లో ఎస్ ఎస్ సి 10/10 జీపిఏ సాధించి మండలంలో టాపర్‌గా నిలిచాడు. శాలిగౌరారం మార్కెట్ కు చెందిన బొడ్డు శంకర్ కుమార్తె బొడ్డు యజ్ఞశ్రీ శాలిగౌరారం జడ్పీ స్కూల్ లో ఎస్ ఎస్ సి చదివి 9.7 జీపిఏ సాదించి ట్రిపుల్ ఐటీ కి ఎంపికయ్యింది. శాలిగౌరారం గ్రామానికి చెందిన కర్నాటి శంకర్ కుమార్తె కర్నాటి తేజశ్విని వల్లాల మోడల్ స్కూల్ ఎస్ఎస్‌సి చదివి 9.7 జీపిఏ సాధించి ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యింది..ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులను ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గ్రామస్థులు అభినదించారు.

డిగ్రీలో .. స్పాట్ అడ్మిషన్లు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల పురుషుల డిగ్రీ కళాశాల, అనంతారంలో ఆయా ఇంగ్లీషు మీడియం కోర్సులలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆర్‌సిఓ యం షకీనా, కళాశాల ప్రిన్సిపాల్ పి వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. అర్హులయిన విద్యార్థులు సంబంధిత ఒరిజినల్ ధృవపత్రాలతో 8 వరకు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నాణ్యమయిన విద్యతో పాటు ఉచిత భోజన వసతి, పాఠ్య పుస్తకాలు, ఇతర సౌకర్యాలు అందుబాటులో వుంటాయని తెలిపారు. అర్హులయిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు. మరింత సమాచారం కొరకు ఫోన్ నెంబర్ 9133982902, 9505110024, 9440420159 లను సప్రదించగలరని ప్రిన్సిపాల్ తెలిపారు .

దొడ్డికొమరయ్య స్ఫూర్తితో ఉద్యమించాలి

- సీపీఐ(ఎం) ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి



నల్గొండ కలెక్టరేట్ : దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ప్రజాసమస్యలు పరిష్కరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉద్యమించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్‌లో దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సభ ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నాటి వీరతెలంగాణ స్ఫూర్తితో సమస్యలు లేని తెలంగాణ కోసం ఐక్యంగా ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలోని అంశాలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని, తెలంగాణ రాష్ట్రానికి రావల్సిన నిధులు వెంటనే విడుదల చేయాలని అన్నారు. జరగబోయే బడ్జెట్ సమావేశాలలో నల్లగొండ జిల్లా సాగు, తాగు నీటి ప్రాజెక్టుల పూర్తికి గత ప్రభుత్వం తగిన నిధులు కేటాయించాలని కోరారు. 1946 జులై4నాడు రోజున దొడ్డి కొమరయ్యను నైజాామ్ పోలీసులకు, భూస్వాములు గుండాలు పొట్టన పెట్టుకున్నారని అన్నారు. వీర తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడని పేర్కొన్నారు. ఈ పోరాటం 1946 నుండి 1951 వరకు జరిగిందని, నైజాామ్ ప్రభుత్వం 1500 మందిని, యూనియన్ సైన్యాలు 2500 మందిని ఎర్రజండా ముద్దుబిడ్డలను పొట్టన పెట్టుకున్నారని పేర్కొన్నారు. జులై4ను రైతు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సభలో ఆ పార్టీ జిల్లా నాయకులు తుమ్మల వీరారెడ్డి, బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, సయ్యద్ హాషం, పి. నర్సిరెడ్డి, వి. నారాయణరెడ్డి, దండెంపల్లి సత్తయ్య తుమ్మల పద్మ యస్. వెంకటరమణారెడ్డి, అనంతుల శంకరయ్య, బూతం అరుణ, సరోజ, కొండ వెంకన్న, బొల్లు రవింద్రకుమార్, మన్నెం బిక్షం, సైదాచారి, పప్పుల మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

- రాష్ట్ర ప్రెస్‌అకాడమీ చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్నటువంటి వర్కింగ్ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ధనవంతు సహాయంగా కృషి చేస్తానని టీయూడబ్ల్యూజే ఐజేయూ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు .గురువారం పట్టణంలోని నూతనంగా ఏర్పాటు చేసిన టీయూడబ్ల్యూజే ఐజేయూ కొండమల్లేపల్లి ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ తో కలిసి కార్యాలయంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ మీడియా రంగంలో పనిచేస్తున్నటువంటి ప్రతి జర్నలిస్టు కూడా ప్రజా సమస్యల పైన స్పందిస్తూ ఎప్పటికప్పుడు వార్తలను క్లుప్తంగా వృత్తి ధర్మాన్ని పాటిస్తూ ప్రభుత్వాలకు ప్రజాప్రతినిధులకు ప్రజల సమస్యలు తెలిసే విధంగా రాయాలన్నారు. వ్యక్తిగతంగా గాని, ఇతర వ్యక్తుల పైన గాని కక్షపూరితమైనటువంటి వార్తలను రాయకూడదని అన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సమావేశమై జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఇండ్ల నిర్మాణానికి, హెల్త్ కార్డులు, వంటి జర్నలిస్టుల సమస్యలపైన చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఎమ్మెల్యే నేనావత్ బాలునయక్ మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం లో పనిచేస్తున్నటువంటి మీడియా అక్రిడిటేషన్ కార్డు కలిగి ఉన్నటువంటి ప్రతి జర్నలిస్టుకు కూడా ఇండ్ల స్థలాలు, ఇండ్లు నిర్మించేందుకు తన వంతు సహాయంగా కృషి చేస్తానన్నారు. అనంతరం వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయూ రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ, జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు దోసపాటి శ్రీనివాస్, కాంగ్రెస్ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పులి మామిడి మహేందర్ రెడ్డి, దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు గిరిధర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమన రెడ్డి, నాయిని మాధవరెడ్డి సిరాజ్ ఖాన్, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్ కేసాని లింగారెడ్డి, కొండమల్లేపల్లి ప్లస్ అసోసియేషన్ మండల అధ్యక్షులు ఏరుకొండ రాము, ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి ముత్యాలు, ఖాజా మైనుద్దీన్, చిలువేరు శ్రీధర్, కార్తీక్, మహేందర్, వెంకటరమణ, అంజి, గిరి, సైదులు, శ్రీను సతీష్ తదితర జర్నలిస్టులు, పాల్గొన్నారు.

ప్రజల ఇబ్బందులను తొలగించాలి



- ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలి
- ప్రజావాణిని సందర్శించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మున్సిపాలిటీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కారం చూపించాలని అదనపు కలెక్టర్ పూర్ణ చందర్ ఆదేశించారు. మున్సిపాలిటీలో ప్రజావాణిలో భాగంగా గురువారం పట్టణంలోని 41,13, 22,44,23 వార్డులను సందర్శించి ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడారు. ప్రతిరోజు పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని ప్రస్తుత వర్షాకాలం కారణంగా అన్ని వార్డులలో దోమలు ఈగలు వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ చేయాలని సూచించారు. ఆయా వార్డులలో ప్రజల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకొని ఆరోగ్య విషయాలు పై అవగాహన కల్పించాలని కోరారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఆయన వెంట కమిషనర్ ఎండి యూసుఫ్,కౌన్సిలర్ మలగం రమేష్ మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

11వ వార్డు సమస్యలు పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టర్

విలీన ప్రాంతమైన 11వ వార్డు అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య కోరారు. గురువారం 11వ వార్డు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి హాజరై ప్రత్యేక అధికారి జ్యోతి కి వార్డు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గృహకల్ప నుండి కతాలగూడెం వరకు రోడ్డు గుంతల మాయమై ఉన్నదని దానికి వెంటనే డబుల్ సిసి రోడ్డు డ్రైనేజీ నిర్మాణం చేయాలని, అర్బన్ కాలనీ గ్రౌండ్‌కు ప్రహరీ గోడ నిర్మించి వాకింగ్ ట్రాకర్, ఓపెన్ జిమ్, క్రీడా సామాగ్రి ఏర్పాటు చేయాలని, పిహెచ్‌సి సబ్ సెంటర్ కు డాక్టర్, అవసరమైన సిబ్బందిని నియమించాలని కోరారు. పట్టణ అభివృద్ధికి ఆటంకంగా ఉన్న 565 జాతీయ రహదారి బైపాస్ రోడ్డు నిర్మాణం ఆప్షన్ 3ను రద్దుచేసి మున్సిపల్ పరిధి బయట నుండి బైపాస్ రోడ్డు నిర్మాణం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యురాలు దండెంపల్లి సరోజ, శాఖ కార్యదర్శి పనస చంద్రయ్య , వార్డు ప్రజలు భిక్షమయ్య, వెంకన్న , వార్డు ప్రజావాణి అధికారులు ఆశ, అంగన్వాడీ, ఆర్.పీ ఎలక్ట్రిసిటీ హెల్పర్ వెంకట్ రెడ్డి, రమాదేవి, సునీత, సైదమ్మ, క్రాంతి, కవిత, మమత, నూర్జహాన్, తదితరులు పాల్గొన్నారు.

నాయకుల సేవలు ప్రజలు మర్చిపోలేరు



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ప్రజా పరిపాలనలో నాయకుల, ప్రజా ప్రతినిధుల, తమ పదవి కాలంలో ప్రజలకు అందించినటువంటి సేవలను ప్రజలు ఏనాటికి మర్చిపోలేరని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్, కె. శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. గురువారం కొండమల్లేపల్లి పట్టణంలోని విష్ణు కాంప్లెక్స్ షాపింగ్ మాల్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించినటువంటి మండల ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిల ఎంపీటీసీల వీడుకోలు ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని వారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి గారు తన ఐదు సంవత్సరాల పరిపాలన పదవీకాలంలో మండలంలోని ఆయా గ్రామాల ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తమ వంతు సహాయంగా వారు చేసినటువంటి అభివృద్ధి పనులను ప్రజలు మర్చిపోరని అన్నారు. అలాంటి నాయకుల సేవలను ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని ప్రజా సేవకులుగా పేరుపొందినటువంటి వీరు రాబోయే రోజుల్లో రాజకీయంగా అంచలంచలుగా ఎదుగుతారని అన్నారు, అనంతరం ఎంపీపీ దంపతులకు, జడ్పిటిసి సర్వసతమ్మకు, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లకు, ఆయా గ్రామాల ఎంపీటీసీలకు పుష్పగుచ్చమించి ఘనంగా శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, నాయిని మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన్ రెడ్డి, సిరాజ్ ఖాన్, కొండమల్లేపల్లి మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగంధర్ రెడ్డి, ఉపసర్పంచ్ గంధం సురేష్, మండలంలోని ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, మీడియా మిత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎంపీపీ దంపతుల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఆర్డీవో



- కార్యాలయంలో బెంచ్ పై పడుకున్న వృద్ధుడు
- చూసి సమస్య తెలుసుకొని పరిష్కరించిన ఆర్డీఓ
- పెద్దాయనకు ఇబ్బందులు పెడితే చర్యలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

సహజంగా అధికారులు తమకు వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరిస్తారు. కానీ మిర్యాలగూడ ఆర్డీవో శ్రీనివాసరావు తనకు కనబడిన వృద్ధుడిని పలకరించి అతని సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కారం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సంఘటన గురువారం ఆర్డీవో కార్యాలయంలో చోటుచేసుకుంది. మడుగులపల్లి మండలం తోపుచర్ల గ్రామానికి చెందిన దారేపల్లి సైదులు వృద్యాపంలో ఉన్నాడు. అతనికి ఉన్న వ్యవసాయ భూమిని ముగ్గురు కొడుకులు తీసుకున్నారు. ఇప్పుడు కనీసం అన్నం కూడా పెట్టకపోవడంతో దిక్కుతో స్థితిలో గురువారం ఆర్డీవో కార్యాలయంకు చేరుకున్నాడు. కార్యాలయంలోని బెంచు పడుకున్నాడు. మధ్యాహ్నం బోజనంకు వెళ్లే సమయంలో బెంచి పై పడుకున్న వృద్ధిడిని చూసి పలకరించాడు. సమస్య అడిగి తెలుసుకున్నారు. వెంటనే కొడుకు, కొడలకు ఫోన్ చేసి మందలించారు. వృద్ధాప్యంలో ఉన్న తండ్రిని సరిగా చూసుకోకపోతే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. వారిని పిలిపించి మందలించి ఆ వృద్ధుడిని వారి వెంట పంపించారు. బాధలో ఉన్న వృద్ధుడికి ఓదార్చి ధైర్యం ఇచ్చి కుమారులకు మందలించి సమస్యను పరిష్కరించి మానవత్వం చాటుకున్నారు ఆడియో మానవత్వం చూసి పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)

స్వాతంత్ర్య సమరయోధులు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా గురువారం మండలంలోని కొరటికల్ గ్రామంలో అల్లూరి సీతారామరాజు యువజన సంఘం ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు పల్లపు విజయ్ ఉపాధ్యక్షులు చిన్నం వెలందర్ విద్యుత్ లైన్మెన్ తవిటి రాజు నాయకులు గాడిపల్లి ఉదయ్ కుమార్, సోమేశ్ పాల్గొన్నారు

ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని కలిసిన నారబోయిన రవి



నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని గురువారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నారాబోయిన రవి మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్ష సమావేశములను నిర్వహించి మునుగోడు నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారన్నారు. మంత్రివర్గ విస్తరణలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావడం ఖాయమని భీమా వ్యక్తం చేశారు . ఆయన వెంట కాంగ్రెస్ జిల్లా నాయకులు అనంత స్వామి గౌడ్ తదితరులు ఉన్నారు.



సెప్టిక్ ట్యాంకులను ఏర్పాటు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎం)



మండల కేంద్రంలో నిర్మించి ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్‌లలో నివసించే ప్రజలు బహిర్భూమికి వెళ్లడానికి వసతులు లేక అనేక ఇబ్బంది పడుతున్నారని వెంటనే ప్రభుత్వం సెప్టిక్ ట్యాంకులను ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా పోరుబాట కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సీపీఐ(ఎం) మండల పార్టీ ఆధ్వర్యంలో సందర్శించి, పరిశీలించి నివాసం ఉన్న ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివాసం ఉంటున్న మహిళలు బహిర్భూమికి వెళ్లడం కోసం పాత పద్ధతులలోనే చెట్లను వెతుక్కోవాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటికి కిటికీల ఫ్రేములు ఉన్నాయి తప్ప వాటికి గ్లాసులు, చెక్క డోర్లు గాని లేవు అని, ఇంటి కిటికీలకు కరెంటు తీగలు ఆనుకునే పద్ధతిలో ఉన్నాయని ఆయన అన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలని లేనియెడల పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం మండల నాయకులు గుణబోయిన స్వామి, కందడి వెంకట్ రెడ్డి, తుమ్మల సత్యనారాయణ రెడ్డి నివాస ప్రజలు గర్దాస్ లింగయ్య, రచ్చ రమేష్, మాంద్ర మహేష్, వేముల నరసింహ లక్ష్మి, భాగ్యమ్మ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి



- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి

నవతెలంగాణ -వలిగొండ రూరల్

పులిగిల్ల కేర్చిపల్లి గ్రామాల మధ్యన ధ్వంసమైన బీటీ రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. గురువారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో సర్వే నిర్వహించి అధ్వానమైన బీటీ రోడ్డును పరిశీలించి మాట్లాడుతూ గత 25 సంవత్సరాల క్రితం వేసిన బీటీ రోడ్డు గత ఐదు సంవత్సరాల నుండి గుంతల మయమైన ప్రభుత్వం స్థానిక,మండల ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని,ఈ రోడ్డు వెంట నిత్యం అనేక మంది రైతులు తమ వ్యవసాయ పనుల నిమిత్తం రాకపోకలు కొనసాగిస్తుంటారని అదేవిధంగా వేములకొండ అరూర్ వెల్వర్తి గ్రామాలకు చెందిన ప్రజలు జిల్లా కేంద్రమైన భువనగిరికి వివిధ పనుల నిమిత్తం ప్రయాణం సాగిస్తారని ఈ రోడ్డు ధ్వంసం కావడంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారని వెంటనే బీటీ రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వాకిటి వెంకటరెడ్డి, బుగ్గ చంద్రమౌళి, మారబోయిన నరసింహ, దొడ్డి బిక్షపతి, కొమ్మిడి సత్తిరెడ్డి,వరుకుప్పల యాదయ్య, వేముల చంద్రయ్య వడ్లకొండ శంకరయ్య వేముల ముత్తయ్య, వడ్డెమాని రవి, వేముల అమరెందర్,వనం యాదయ్య,సందేల లింగస్వామి, వేముల రాములు, వరికుప్పల నరసింహ, వేముల నాగరాజు, వేముల కృష్ణ,వేముల మల్లేశ్ పాల్గొన్నారు.

ఏరియాస్పత్రిలో మాజీ సీఎం రోశయ్య జయంతి సందర్భంగా అల్పాహార వితరణ

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర మాజీ సీఎం కొనిజేటి రోశయ్య 91వ జయంతి సందర్భంగా గురువారం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ మీల్స్ ఆన్ వీల్స్ సంయుక్తంగా అల్పాహార వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మీల్స్ ఆన్ వీల్స్ చైర్మన్ మా శెట్టి శ్రీనివాస్ డైమండ్ మాట్లాడుతూ అల్పాహార వితరణ కార్యక్రమం నేటికీ 607వ రోజుకు చేరుకున్నట్లు తెలిపారు. నేడు మాజీ సీఎం రోశయ్య జయంతి సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అల్పాహార వితరణ కార్యక్రమాన్ని కి చేయూత అందించారని తెలిపారు. అలాగే గోపగాని రాము,లక్ష్మణ్ పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి రోగులకు వారి తరపున బంధువులకు ఉచిత అల్పాహార కార్యక్రమాన్ని నిర్వహించారని చెప్పారు.ఈ కార్యక్రమంలో లైన్ లీడర్స్ ఏచూరి మురహరి - భాగ్యలక్ష్మి దంపతులు, తెడ్ల జోహార్ బాబు, ఎనగండ్ల లింగయ్య, బీఎం నాయుడు, కోలా సైదులు, శంకర్ నాయక్, సామా శ్రీనివాస్, వాలంటరీ రఫీ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేయాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్

నవతెలంగాణ బీబీనగర్



మండల కేంద్రంలోని పీర్లగుట్టకు నిర్మిస్తున్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేయాలని సీపీఐ(ఎం) యాదాద్రి జిల్లా పోరుబాటలో భాగంగా గురువారం మండల కమిటీ ఆధ్వర్యంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత లోపించడం, నాణ్యత లేకపోవడం, నిర్మాణం జాప్యం చేసుకొని ఇప్పటివరకు ఇండ్లు పంపిణీ చేయకపోవడం చాలా దారుణమని అన్నారు. మండల కేంద్రంలో 14 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేద ప్రజలకు కేటాయించినా వాటి నిర్మాణం పూర్తికాక నిరుపయోగంగా ఉండి సంవత్సరాలు గడుస్తున్నా ఇళ్లను పూర్తి చేయకుండా ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తుందని అన్నారు. ఇకనైనా లబ్ధిదారులకు పూర్తి సౌకర్యాలు ఏర్పాటు చేసి అర్హులను గుర్తించి వారికి అందజేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఇల్లు లబ్ధిదారులకు అందే వరకు సీపీఐ(ఎం) పోరాటం నిర్వహిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల మాజి కార్యదర్శి బండారు శ్రీరాములు, నాయకులు చంచల సురేందర్, కీమా నాయక్, కిషన్ కుమార్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనం...!

- ఎంపీపీ, ఎంపీటీసీ, మాజీ సర్పంచులకు ఘన సన్మానం

నవతెలంగాణ-పెద్దవూర



ఎంపిటీసీల పాలన ముగియడం తో గురువారం పెద్దవూర మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్ రెడ్డి అధ్యక్షతన ఆత్మీయ సమ్మేళన సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులు,మాజీ సర్పంచులు, ప్రాదేశిక సభ్యులను ఒకరికొకరు ఆత్మీయంగ కలుసు కున్నారు. ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్ రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. ఎంపీటీసీ సభ్యులను, సర్పంచులను మండల ప్రత్యేక అధికారి వేంకయ్య ఎంపీపీ, ఇంచార్జి ఎంపీడీఓ హఫీజ్ ఖాన్‌లు సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.ఐదేళ్ల కాలంలో తాను చేసిన అభివృద్ధిని ఎంపీపీ వివరించారు. మండల కేంద్రం లో 1కోటి 50,లక్షల రూపాయలు తో ప్రభుత్వ ఆసుపత్రి కొత్త భవనం మంజూరు చేసినట్టు తెలిపారు.అనంతరం సీపీఐ(ఎం)క్మి మండల కార్యదర్శి కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య ప్రజాప్రదినిధులు, చేసిన అభివృద్ధి, గురించి పాట రూపంలో పాడి వినిపించి అందరిని అలరించారు. ఈకార్యక్రమంలో మండలం ప్రత్యేక అధికారి వెంకయ్య,సీనియర్ నాయకులు మీరెడ్డి జయపాల్ రెడ్డీ బీజేపీ రాష్ట్ర నాయకులు రిక్కల ఇంద్రసేనారెడ్డీ, రెడ్డీ,ఎంపీటీసీలు గోదాల నారాయణ రెడ్డీ,పులిమాల కృష్ణారావు, జాటావత్ జ్యోతి కృష్ణ, దేవసాని లక్ష్మిపుల్లారెడ్డీ,తరి లక్ష్మి వెంకటయ్య,కో అప్షన్ సభ్యులు భషీర్, పీఏసీఎస్ మండల సీఈఓ వదిరెడ్డి వెంకట్ రెడ్డీ మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | జులై 05, 2024 | www.navatelangana.com

నకిరేకల్ మండల ప్రత్యేకాధికారిగా కిరణ్ కుమార్



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా నకిరేకల్ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్. ఎస్. కిరణ్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజావాణి ద్వారా గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలను ప్రజావాణిలో విన్నవించుకోవడం వల్ల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజావాణి ద్వారా సమస్యను తమ దృష్టికి తీసుకువచ్చినట్లైతే సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.

పంటల మద్దతు ధర చట్టం చేయాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట

రైతుల పండించిన పంటలకు మద్దతు ధర కోసం పార్లమెంటులో చట్టం చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అఖిల భారత రైతు సంఘం పిలుపులో భాగంగా గురువారం స్థానిక తహసిల్దార్ లాల్ బహదూర్‌కు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం 14రకాల పంటలకు మద్దతు ధర ప్రకటించింది కాని అవి రైతుల శ్రమకు తోడ్పడేవిదంగా లేవన్నారు. వరికి రూ.117, పత్తికి రూ.712లు మాత్రమే ప్రకటించడం సహితం కాదన్నారు. వరికి క్వింటాల్‌కు రూ.700లు, పత్తికి క్వింటాల్‌కు రూ.2200ల మద్దతు ధర పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. పార్లమెంటులో మద్దతు ధరకు చట్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘం మండల అధ్యక్షుడు గన్నెబోయిన విజయభాస్కర్, పార్టీ పట్టణ కార్యదర్శి గాదె నరేందర్, బల్గూరి అంజయ్య, పిట్టల శ్రీనివాస్, అంబటి మల్లా రెడ్డి, అప్పం సురేందర్ పాల్గొన్నారు.

ముంచుకొస్తున్న సీజనల్ ముప్పు

- ప్రమాదమే అంటున్నా వైద్యులు
- వానకాలం రోగాలకు అవకాశం
- పరిసరాల పరిశుభ్రతే నివారణ
- ప్రణాళికలు సిద్ధం చేశాం
- కోటాచలం, డీఎం హెచ్ ఓ



నవతెలంగాణ-సూర్యాపేట

ఎండల ముప్పు నుండి కోలుకున్న ప్రజలకు వానాకాలం తో సీజనల్ వ్యాధుల ముప్పు ముంచుకొస్తుంది. వానాకాలం రోగాలకు అనుకూల సమయం. ప్రధానంగా పారిశుధ్యనిర్వహణ పరిసరాల అపరిశుభ్రత తో పాటు కలుషిత నీటితో ఎక్కువ రోగాలు వస్తూ ఉంటాయి. పారిశుధ్యం, వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పై అంతంత మాత్రమే అవగాహన గల జిల్లాలో సీజనల్ వ్యాధుల ముప్పు పొంచి ఉంది. ప్రతి సంవత్సరం జూన్ నుండి సెప్టెంబర్ వరకు ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారు. అప్పటికప్పుడు ఉష్ణోగ్రతలు పెరగడం.. వెంటనే భారీ వర్షం కురవడం లాంటివి వాతావరణంలో మార్పులు,చేర్పులు చోటుచేసుకోవడంతో ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. దీంతో రోగులు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలి వస్తున్నారు. ప్రతి రోజు కూడా ఒపి 700 నుండి 1200 వరకు రావడం గమన్హారం.ఆసుపత్రిలో బెడ్‌లు పేషంట్లతో కిక్కిరిసి పోతున్నాయి.ఇక్కడే కాకుండా ప్రయివేటు ఆసుపత్రిలలో కూడా పలు రోగాలతో ప్రజలు చికిత్స పొందుతున్నారు. దీనికి సీజనల్ వ్యాధులు తోడైతే పరిస్థితి తీవ్రంగా మారే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే జిల్లా అధికార యంత్రాంగం సీజనల్ వ్యాధుల నివారణకు ప్రణాళిక సిద్ధం చేస్తుంది. ఇప్పటికే కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సీజనల్ వ్యాధులపై సంబంధిత అధికారులతో ఇటీవల సమావేశం నిర్వహించారు.

పారిశుధ్య నిర్వహణ అధ్వానం

కాగా జిల్లాలోని చాలా గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా ఉంది.ప్రధానంగా గ్రామాల్లో సర్పంచ్ లు లేకపోవడంతో పాటు ఇటివలే ఎంపీటీసీ,జెడ్పీటీసీ ల పదవి కాలం పూర్తి కావడంతో వీధుల్లో చెత్త చెదారం పేరుకుపోయి మురుగు కాలువలు దుర్గంధం వెదజల్లుతూన్నాయి. మురుగునీరు రోడ్ల పై ప్రవహిస్తున్నాయి. ఈ వర్షాకాలం సీజన్ లో దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ చికెన్ గున్యా, మెదడు వాపు, ఫైలేరియా, టైఫాయిడ్, డయేరియా, వాంతులు, విరేచనాలతో పాటు సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది.

అపరిశుభ్రత కారణం

సీజనల్ వ్యాధులు ప్రబలడానికి ఎక్కువగా అపరిశుభ్రత, కలుషితం నీరే కారణంగా చెప్పొచ్చు. వ్యాధులను అరికట్టేందుకు పరిశుభ్రమైన వాతావరణం నెలకొల్పడం తోపాటు దోమల వ్యాప్తిని నివారణకు క్లోరినేషన్, ఫాగింగ్,డ్రై డే వంటి కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంది. జిల్లాలోని పలు గ్రామాలలో అస్తవ్యస్త డ్రైనేజీ లతో అపరిశుభ్రత వాతావరణంతో దోమలు వ్యాప్తి చెంది సీజనల్ వ్యాధులతో పాటు జ్వర పీడితులు సంఖ్య పెరిగే ప్రమాదం ఉంది. కాగా గత సంవత్సరం సమయంలోనే విష జ్వరాల బారిన పడిన ప్రజలు అల్లాడిన విషయం తెలిసిందే. అదేవిధంగా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, డయేరియా లాంటి అంటువ్యాధులు ప్రబలిన విషయం కూడా విదితమే. ఈ నేపథ్యంలో ప్రస్తుతం వానకాలం పూర్తయ్యేవరకు సీజనల్ వ్యాధుల ముప్పు ఉన్న క్రమంలో అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సి ఉంటుంది. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణకు ట్రాక్టర్లు, మల్టీ పర్పస్ వర్కర్లను నియమించారు.

ఏది చిత్తశుద్ధి

కాలానికి ముందు సీజన్ వ్యాధులను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం తగ్గుతుంది. ఇది కేవలం ఇంఛార్జి కార్యదర్శుల పర్యవేక్షణలోనే పారిశుద్ధ్య పనులు సాగుతున్నాయి.

జిల్లాలో ఇప్పటివరకు బోధకాలు తో ఇబ్బంది పడుతున్న పలువురికి రూ.2వేల చొప్పున అందిస్తున్నారు.కాగా చిలుకూరు మండలంలోని బేతావోలు గ్రామంలో వ్యాధులు ఎక్కువగా ప్రభలుతున్నాయి.ఈ గ్రామాన్ని సమస్యాత్మక గ్రామంగా గుర్తించారు. టైగర్ మస్కిటో తో డెంగ్యూ ఎక్కువగా సోకుతుంది. వీటి ప్రభావం ఎక్కువగా పిల్లలు, వృద్ధులపై ఎక్కువగా ఉండే అవకాశం ఉంది.దీని నిర్ధారణ కోసం రోజుకు దాదాపు 90 ఎలిసా టెస్టులు నిర్వహించాలని...గ్రామంలో ప్రత్యేక పారిశుధ్యం చేపట్టి కేసులు నమోదు కాకుండా జాగ్రత్తలు చేపట్టాలని సంబంధిత వైద్యాధికారులకు కలెక్టర్ సూచించారు.

ప్రణాళికలు సిద్ధం చేశాం...

డాక్టర్ కోటాచలం, డీఎం హెచ్ ఓ,సూర్యాపేట



సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నాం. సీజనల్ వ్యాధులపై దృష్టి సారించాం. గతంలో వ్యాధులు ప్రబలిన ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. ఇది గాక ఫాగింగ్ స్ప్రే చేస్తున్నాము.గతంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధులు ప్రబలిన గ్రామాలను గుర్తించాం. ఆయా ప్రాంతాలలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. ఆశాలు,వైద్య సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్నారు. ఇప్పటికే చిలుకూరు మండలం లోని బేతావోలు, ఆత్మకూరు ఎస్ మండలంలోని కోటపాడు,రాయిపాడు తదితర ప్రాంతాలను గుర్తించాం. ఆ ప్రాంతాల్లో చర్యలు తీసుకుంటున్నాం. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా పరిధిలోని పిహెచ్‌సి సెంటర్ ను సంప్రదించాలి.

ప్రభుత్వ బడులు నిలవాలి
చదువులో అంతరాలు పోవాలి

- ఎమ్మెల్సీ నర్సిరెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

ప్రభుత్వ బడులు నిలిచి చదువులో అంతరాలు పోవాలన్నదే తన నినాదం అని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి అన్నారు.గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తన ఎమ్మెల్సీ నిధులు 55 లక్షలతో నిర్మాణం అవుతున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. తాను 35 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగటం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థి ఆంగ్ల భాషలో నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. అమ్మాయి చదువు దేశానికి వెలుగని ప్రభుత్వ బడులను చిన్నతనంగా చూడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంద్రయ్య, కళాశాల ప్రిన్సిపాల్ యాదయ్య ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించండి



నవతెలంగాణ-నకిరేకల్

ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. గురువారం మండలంలోని నోముల గ్రామం లో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 20 లక్షల తో ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ కింద ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలు అంది విధంగా చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నకిరేకంటి ఏసు పాదం, ఎంపీటీసీ సామ మల్లమ్మ, మాజీ సర్పంచులు కుంచం రమణమ్మ సోమయ్య, బాదిని వెంకటరమణ, గుడిపల్లి బాల నరసయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు సామ రవీందర్ రెడ్డి, యాస కరుణాకర్ రెడ్డి, కనుకుల శ్రీనివాసరెడ్డి, సామ సురేందర్ రెడ్డి, భూపతి నరసింహ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎడిట్ ఆప్షన్ లేక లబ్దిదారులకు ఇబ్బందులు



- ప్రజాపాలన దరఖాస్తులకు ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలి
- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం

నవతెలంగాణ-రామన్నపేట

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించి ఇండ్లు, సబ్సిడీ గ్యాస్, ఉచిత కరెంట్ కావలసిన అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. అర్హులైన లబ్ధిదారులు ఆ దరఖాస్తులో వేటికి అర్హత ఉందో వాటికి టిక్ చేయాలని తెలిపారు. ఆ మాదిరిగా లబ్ధిదారులు దరఖాస్తును పూర్తి వివరాలతో నింపి అధికారులకు అందజేశారు. అధికారులు వాటిని వారం, 10 రోజులు కష్టపడి ఆన్లైన్ చేశారు. వీటి ఆధారంగా ప్రభుత్వం ప్రకటించిన పథకాలకు లబ్ధిదారులు అర్హత పొందారు. అంతా బాగానే ఉంది. కానీ కొంతమంది లబ్ధిదారులు ఉచిత కరెంటుకు, సబ్సిడీ గ్యాస్ పథకాలకు అర్హత రాకపోవడంతో హుటాహుటిన ఆధార్ కార్డ్, గ్యాస్ కార్డ్ తీసుకొని గ్యాస్ డిస్ట్రిబ్యూషన్, కరెంట్ ఆఫీసులకు క్యూ కట్టారు. అక్కడి అధికారులు, సిబ్బంది మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లాలని అక్కడ విచారించాలని సూచించడంతో మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లి వారు ఎందుకు అర్హత పొందలేదో అక్కడి అధికారులను, సిబ్బందిని అడిగి తెలుసుకొని విస్తూ పోయారు. మీరు ప్రజా పాలనలో అందించిన దరఖాస్తులు కరెంటు పైన లేదా గ్యాస్ ఆప్షన్ పైన టిక్ చేయలేదని చెప్పడంతో ఆందోళన గురయ్యారు. మరికొందరు టిక్ చేసిన సిబ్బంది పొరపాటున ఆన్లైన్ చెయ్యకపోవడంతో వారు లబ్ధి పొందలేకపోయారు. ఇప్పుడు వాటిని సరి చేయడం కుదరదని ప్రభుత్వం మళ్ళీ ప్రజాపాలన పెట్టేంత వరకు వేచి చూడాల్సిందేనని అధికారులు తేల్చి చెప్పడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడక తప్పడం లేదు. ప్రజాపాలన దరఖాస్తులను ఎడిట్ చేయడానికి అవకాశం ఇవ్వాలని, అసలు దరఖాస్తు పెట్టని వారికి పెట్టుకునే ఛాన్స్ ఇవ్వాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

ఎడిట్ ఆప్షన్ సౌకర్యం ఇవ్వాలి: సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం



ప్రజాపాలన దరఖాస్తులు కొంతమంది లబ్ధిదారులు అర్హత ఉన్న అన్ని వస్తాయో లేదో నన్న అనుమానంతో కొన్నింటికి టిక్ చేయలేదని, మరికొందరు అన్నింటికీ చేసినా ప్రభుత్వ సిబ్బంది పొరపాటున ఆన్లైన్ చేయకపోవడంతో లబ్ధిదారులు నష్టపోవాల్సిన పరిస్థితి వచ్చింది. ప్రభుత్వం అర్హులైన పేదలందరూ లబ్ధి పొందడానికి ప్రజా పాలన దరఖాస్తులలో సవరణ చేయడానికి ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలి. నాలుగు నెలలకు ఒకసారి ప్రజాపాలన నిర్వహిస్తామని ప్రభుత్వం చెప్పినందున నాలుగు నెలలు పూర్తయినందున మరోసారి ప్రజా పాలన పెట్టాలి. పెన్షన్ల కోసం అనేకమంది వికలాంగులు, వృత్తిదారులు, వృద్ధులు ఎదురు చూస్తున్నారు. వీలైనంత తొందరలో తిరిగి ప్రజా పాలన నిర్వహించి అర్హులైన పేదల నుండి దరఖాస్తులు స్వీకరించాలి.

సమస్యలు పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని 43వ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఎండి.ఆయూబ్ ఆధ్వర్యంలో ఆ వార్డ్ కాలనీవాసులు గురువారం ప్రజావాణి ద్వారా అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. వార్డులో ఉన్న ప్రధాన మురికి కాలువలో చెత్తాచెదారం నిండి ఉండడంతో కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రస్తుత వాన కాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని వెంటనే సిల్ట్ తీయాలని పేర్కొన్నారు. డీఎస్ హెం నీడ్స్ నుంచి ఉస్మానియా మసీద్ చివరి వరకు గుంతల మయంగా ఉన్న ప్రధాన రోడ్డును వెంటనే వేయాలని కోరారు .అదేవిధంగా ఆయా వీధులలో అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీలను, సీసీ రోడ్లను ఏర్పాటు చేయాలని కోరారు. వార్డులో సింగల్ ఫేస్ వల్ల నిరంతరం విద్యుత్ కోత వస్తుందని, ప్రతిరోజు కరెంట్ కట్ అవుతుందని, త్రీఫేస్ కరెంట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పాతబడిపోయిన విద్యుత్ స్తంభాలు , వైర్లను మార్చాలని కోరారు. స్పందించిన అధికారులు తక్షణమే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో సీనియర్ జర్నలిస్టు ఎండి ఆయూబ్, వీరాచారి, జూకంటి హరిబాబు,అంజద్ వదూద్, చారి, అజ్గర్ భాయ్, ఎండి అన్వర్, ఎండి షఫీ, ఎండి అలీఖాన్, మన్సూర్ తదితరులు ఉన్నారు.



నకిరేకల్ : పట్టణంలోని 18 వ వార్డులో నెలకొని ఉన్న నీటి సమస్య, వీధిలైట్ల సమస్య, డ్రైనేజీ సమస్య, శిథిలవస్థకు చేరిన ట్యాంకులు, మౌలిక వసతుల సమస్యలపై గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మున్సిపల్ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో నెలకొని ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ దైద స్వప్న, వంటపాక అంబేద్కర్, యాతాకులు నరసింహ, వంటపాక జమదగ్ని, వంటపాక నరసింహ, వంటపాక దాసు, వంటపాక అశ్విన్, వంటపాక నక్షత్, వంటపాక సతీష్, నల్లగొండ మహేష్, పందిరి సతీష్, కృష్ణయ్య, మట్టి గిరి, ఆదిత్య నివాస్, కళ్యాణ్, అరుణ్ రాము పాల్గొన్నారు.

మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి కనుసన్నల్లోనే బీఆర్ఎస్ నాయకులకు స్థలాల కేటాయింపు

- భూ కుంభకోణం, భూ దందాలపై హైకోర్టుకు
- బీజేపీ రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్ రావు

నవతెలంగాణ-సూర్యాపేట

మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి కనుసన్నలలోనే పట్టణంలోని కుడకుడలో గల ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 126 లో బిఆర్ఎస్ నాయకులకు స్థలాల కేటాయింపు జరిగిందని బిజెపి రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్ రావు ఆరోపించారు. గురువారం స్థానిక కుడకుడలో గల ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 126 ను ఆయన పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. జగదీష్‌రెడ్డి కనుసన్నలలో పనిచేసిన ఆనాటి కలెక్టర్ వెంకట్రావు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఇళ్ల కేటాయిస్తూ జివో అమలు చేశారని విమర్శించారు. అక్రమార్కులకు కలెక్టర్ వెంకట్రావు వంత పాడినారన్నారు. నిబంధనలు పాతరేస్తూ ఖాళీ భూమికి భవనాల క్రమబద్ధీకరణ జివో 58, 59ను అప్పటి జిల్లా కలెక్టర్ వెంకట్రావు అమలు చేశారని ఆరోపించారు. కొంతమంది బిఆర్ఎస్ నాయకులు అదే సర్వే నెంబర్‌లో లేని ఇల్లు ఉన్నట్టుగా చూపించి ఫోటోషాప్ మార్ఫింగ్‌లు చేసి రెగ్యులరైజ్ చేయించుకున్నారని విమర్శించారు. ఒక్కొక్కరికి 100 గజాల నుండి 1900 గజాల వరకు ఎటువంటి ఫీల్డ్ వెరిఫికేషన్ లేకుండానే జివోలు ఇచ్చారని ఆరోపించారు. రాత్రికి రాత్రే పట్టాలు ఇచ్చారని ఫేక్ ఫొటోలతో దరఖాస్తు చేసుకున్న వారికి ఎమ్మార్వో, ఆర్డీఓ, కలెక్టర్ లు జివో ఇచ్చి ప్రభుత్వాన్ని మోసం చేశారని వీరిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అనుచరుల భూ కుంభకోణం, భూ దందాలపై హైకోర్టుకు వెళ్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి అబిద్, జిల్లా ఉపాధ్యక్షులు చల్లమల్ల నరసింహ, మండల అధ్యక్షులు పందిరి రామ్‌రెడ్డి, పేర్వాల లక్ష్మణరావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ధరావత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా నాయకులు నూకల శైలేందర్, యార్లగడ్డ రామారావు, బత్తుల బాబు ,మైనారిటీ మోర్చా పట్టణ అధ్యక్షుడు షేక్ సలీం పాషా, పట్టణ నాయకులు బొడ్డుపల్లి నరేష్, జోగం సాయి ,ధరావత్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.





అవినీతి అధికారులను సస్పెండ్ చేయాలి

- సీపీఐ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

సంస్థాన్ నారాయణపురం: అవినీతి అధికారులను సస్పెండ్ చేయాలని, తహశీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని డిమాండ్ చేస్తూ గురువారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. అవినీతికి పాల్పడిన తహశీల్దార్, సర్వేయర్‌లను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న రైతుల దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. రైతులను ఇబ్బందులు పెడుతున్న సర్వేయర్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. డాక్యుమెంట్ రైటర్‌ల ద్వారా తాసిల్దార్ కార్యాలయంలో జరుగుతున్న దళారి వ్యవస్థను నిర్మూలించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్,రాష్ట్ర కమిటీ సభ్యులు కే.శ్రీనివాస్,జిల్లా కమిటీ సభ్యులు బచ్చనగొని గాలయ్య,నాయకులు చిలువేరు అంజయ్య,పల్లె మల్లారెడ్డి,కలకొండ సంజీవ, వీరమల్ల యాదయ్య, భీమనపల్లి గాలయ్య, చిలువేరు అంజయ్య, ఈద మల్లయ్య, సూరపల్లి జనార్థన్, జక్కిడి మల్లారెడ్డి తదితరులు ఉన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ ఎం కృష్ణకు అందజేశారు.

మొక్కలు పెంచేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

ఆలేరుటౌన్ : రానున్న రోజుల్లో విస్తారంగా వర్షాలు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో వర్షాకాలంలో మొక్కలు విస్తారంగా పెంచేందుకు గ్రామ పంచాయతీ సెక్రటరీలు, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లకు, మండల కేంద్రంలో గురువారం ఎంపీడీవో కార్యాలయం లో వర్షాకాలం నేపథ్యంలో మొక్క లు, పెంపకం పరిసరాల పరిశుభ్రత మన ఊరు, మన ఆరోగ్యంలో భాగంగా మండల అభివృద్ధి అధికారి, ఎం సత్య ఆంజనేయ ప్రసాద్ అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో ఎంఏ సలీం, మండల గ్రామీణ ఉపాధి హామీ అధికారి వెంకట కిషన్ రావు, సెక్రటరీలు సెక్రెటరీ శ్రీలత, స్వప్న, ఇందిరా, రాహుల్, శ్రీకాంత్ రెడ్డి ,మల్లేష్, రామకృష్ణ, శ్రీకాంత్, సర్వర్ నాయక్, కనకరాజు, తిరుమలాచారి, టెక్నికల్ అసిస్టెంట్లు, రామచంద్రయ్య చారి, మాటూరి మానస, ఫీల్డ్ అసిస్టెంట్లు కొలనుపాక కుసుమ, టంగుటూరు వడ్డేపల్లి రేణుక, శరాజి పేట రేణుక, పటేల్ గూడెం ఉడుగుల శ్రీనివాస్, రాఘవపురం మేకల రాజు, గుండ్ల గూడెం దాసరి రేణుక, తూర్పు గూడెం గేదపాక నరేందర్, శర్బనాపురం సుమలత, కొల్లూరు సీతా మహేష్, మందనపల్లి చంద్రకళ, మంతపురి సీనియర్ మేట్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త మృతదేహానికి నివాళులర్పించిన మంత్రి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



కనగల్ మండలం బాబాసాహెబ్ గూడెం కి చెందిన నల్లగొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లబోతు సైదిరెడ్డి ప్రమాదవశత్తు కరెంటు షాక్‌తో మరణించారు. ఆయన పార్తివ దేహానికి గురువారం తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులని కలిసి ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనో ధైర్యం కల్పించారు. కుటుంబ పెద్ద కోల్పోయిన వారికి అన్నివిధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-మునుగోడు

ప్రభుత్వ నిబంధనలో నువ్వు ఉల్లంఘించి అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని మునుగోడు ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. గురువారం మండలంలోని కొరటికల్ గ్రామంలో సాండ్ టాక్స్ విధానంపై నిర్వహించిన అవగాహన సదస్సులు ఆయన మాట్లాడుతూ సాండ్ టాక్స్ లో ఇసుకను బుక్ చేసుకున్న వినియోగదారుడికి ఇబ్బందులు కలిగించకుండా ఇసుక రవాణా ను చేయాలని కోరారు . ట్రాక్టర్ యజమానులు 18 సంవత్సరాల లోపు పిల్లలతో ట్రాక్టర్లను నడిపించినట్లయితే తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపిన వారిపై , ఇన్సూరెన్స్, రోడ్ టాక్స్, రోడ్డు రవాణా నిబంధనలు ముల్లంగిస్తే ఎంతటి మారినైనా సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నరేందర్, ఎంపీడీవో కే పూజ, గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ట్రాక్టర్ యూనియన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

గ్రామాల్లో ప్రజావాణి కార్యక్రమం

నవతెలంగాన-చిట్యాలటౌన్

చిట్యాల మండలంలోని గ్రామపంచాయతీలలో గురువారం ప్రజావాణి కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. తాళ్లవెల్లంల గ్రామంలో పలు సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను ఆ గ్రామ ఎంపిటిసి వడ్డేపల్లి లక్ష్మయ్య తో పాటు ఇతర అధికారులు స్వీకరించారు. చిట్యాల మున్సిపాలిటీలో ప్రజావాణి కార్యక్రమాన్ని ఆయా అవార్డుల్లో అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు తమ సమస్యలను ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తులకు పరిష్కారం కానీ సమస్యలను అధికారులకు తెలియజేశారు ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పోతునూరులో పిచ్చి కుక్కల బెడద

నవతెలంగాణ-పెద్దవూర

మండల పరిధిలోని పోతునూరు లో పిచ్చి కుక్కలు బెడద రోజురోజుకు తీవ్ర రూపం దాల్చుతోంది. కుక్కలు దాడులు చేస్తుండటంతో పశువులు, పలువురు గాయాలపాలై అసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. రహదారుల వెంట వెళ్లే ప్రజలు, మూగజీవాలు, పశువుల పైకి కుక్కలు పరుగులు తీసి దాడులు చేస్తున్నాయి. ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారి వెంట కుక్కలు వెంబడిస్తుండటంతో వారు ప్రమాదాల బారినపడుతున్నారు. కొన్ని గ్రామాల్లో తెల్లవారుజామున కొందరు వాకింగ్‌కు వెళ్లే వారు కుక్కల బారిన పడి గాయాల పాలవుతున్నారు. మూగజీవాలు, పశువులు కూడా వీటి బారినపడుతున్నాయి. ఇటీవల పలువురు వీధికుక్కల బారిన పడి గాయపడ్డారు. పిచ్చికుక్కలదాడిలో గ్రామానికి చెందిన వెలిజాలసైదయ్య, నీలం సత్యనారాయణ, ఇన్ ఫాముల విశ్వనాదం రైతులకు సంబంధించి గేదెలు, ఆవులను, తీవ్రంగా గాయాపరి చాయని, గురువారం గ్రామంలో జరిగిన ప్రజాపాలనలో పిచ్చి కుక్కల బెడదనుంచి మా గ్రామాన్ని కాపాడాలని అధికారులుకు అర్జీ పెట్టుకున్నారు.


మౌలిక సదుపాయాలు కల్పించాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

గ్రామాలలో మౌలిక సదుపాయాలు లేక సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న, కనీసం బ్లీచింగ్ పౌడర్ కూడా సప్లై చేయని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నదని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పారిశుద్ధ్య కార్మికులకు సకాలంలో వేతనాలు ఇవ్వడం లేదని, గ్రామపంచాయతీ కార్యదర్శులకు పని భారం ఎక్కువై ఎంపీడీవోల వద్ద లాంగ్ లీవ్‌కు దరఖాస్తు చేసుకుంటున్నారని, కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారంలో నాటిన మొక్కలకు మీరు కూడా పోసే పరిస్థితి లేదన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయనట్లయితే రానున్న రోజుల్లో కలెక్టర్ కార్యాలయాలను ముట్టడి చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోధుమ గడ్డ జలంధర్ రెడ్డి, పొన్నం లక్ష్మయ్య, కోనేటి ఎల్లయ్య, ఆగు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసిన డీసీసీబీ చైర్మెన్

నవతెలంగాణ-మునుగోడు



రాష్ట్ర వ్యవసాయ శాఖ, కోపరేటివ్ సొసైటీ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని నల్లగొండ డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి హైదరాబాదులో కలిసి ఆయనని పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి నల్లగొండ డిసిసిబికి అవసరమైన వివిధ రకాల రుణాలు అందించేందుకు అధిక నిధులు కేటాయించాలని కోరారు. అదేవిధంగా గతంలో డిసిసిబి బ్యాంకుల నుండి రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేసేందుకు కృషి చేయాలని విన్నవించారు. అనంతరం టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు రాష్ట్రంలోని పలువురు డిసిసిబి చైర్మన్లు నూతనంగా చైర్మన్‌గా ఎన్నికైన కుంభం శ్రీనివాస్ రెడ్డిని పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ఉద్యోగుల బదిలీలకు గ్రీన్ సిగ్నల్

ట్రాన్స్ ఫర్స్ , పోస్టింగ్ లపై నిషేధం ఎత్తివేసిన ప్రభుత్వం

ఇక ఊపందుకోనున్న బదిలీల ప్రక్రియ

ఏళ్లుగా నిరీక్షిస్తున్న వారిలో హర్షం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టర్

దీర్ఘకాలంగా ఒకే చోట పనిచేస్తూ బదిలీ కోసం ఏళ్లుగా నిరీక్షిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 2018 తర్వాత ఉద్యోగులకు తీపికబురు అందించింది. సాధారణ బదిలీలపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల 5వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఈ ప్రక్రియ నిర్వహ ణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏళ్ల తరబడి పాతుకు పోయిన ఉద్యోగులకు బదిలీ అనివార్యం కానుంది. ఈ క్రమంలో జిల్లాలో పలువురు జిల్లాస్థాయి అధికారులతో పాటు ఉద్యోగులకు స్థానచలనం కలిగే అవకాశముంది. సర్కారు నిర్ణయంపై ప్రభుత్వ ఉద్యోగుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

40శాతానికి మించకుండా బదిలీలు..

12ఏళ్లుగా ఎలాంటి బదిలీలు లేకపోవడంతో పలువురు జిల్లా స్థాయి అధికారులతో పాటు ఉద్యోగులు దీర్ఘకాలంగా ఒకే చోట పాతుకుపో యారు. కొన్ని శాఖల్లోని అధికారులైతే 20 ఏళ్లుగా అదే చోట పనిచేస్తున్నారు. ఈ ఏడాది జూన్ 30 నాటికి రెండేళ్ల సర్వీస్ పూర్తి కాని ఉద్యోగులను బదిలీ చేయవద్దని సూచించిన ప్రభుత్వం ఒకే స్థానంలో నాలుగేళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న వారిని మాత్రం తప్పనిసరిగా బదిలీ చేయాలని ఆదేశించింది. అలాగే వచ్చే ఏడాది జూన్ 30 వరకు పదవీ విరమణ పొందనున్న ఉద్యోగులకు బదిలీల నుంచి మినహాయి ంపునిచ్చింది. అయితే కార్యాలయ విధులకు ఆటంకం కలగకుండా ఉండేలా ఏ క్యాడర్లోనైనా 40శాతానికి మించి బదిలీలు చేయవద్దని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. దీంతో దీర్ఘకాలంగా పాతుకుపోయిన వారితో పాటు బదిలీల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ తప్పనిసరిగా బదిలీ అయ్యే అవకాశం ఉంది. గతంలో పలుమార్లు బదిలీ కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ ప్రయోజనం లేక నిరాశలో ఉన్న ఉద్యోగులు, అధికారులు సర్కారు నిర్ణయంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. అనుకూల మైన చోటుకు వెళ్లేందుకు నెల ముందు నుంచే ప్రయత్నాలు మొదలు పెట్టిన వారు ప్రస్తుతం ముమ్మరం చేశారు.

15 రోజుల పాటు అవకాశం..

ఉద్యోగుల సాధారణ బదిలీలపై నిషేధం ఎత్తివేసిన ప్రభుత్వం బదిలీల ప్రక్రియ పూర్తి చేసేందుకు 15 రోజుల పాటు గడువు విధించింది. ఈ నెల 5న బదిలీల ప్రక్రియను ప్రారంభించి 20వ తేదీలోగా పూర్తి చేయాలని సూచించింది. దీంతో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ ప్రక్రియ గురువారం నుంచి మొదలు కానుంది. ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని సూచించింది. సీనియారిటీ జాబితా, ఖాళీల వివరాలను కార్యాలయ నోటీసు బోర్డుపై ఉంచడంతో పాటు ఆన్లైన్లోనూ ఆయా శాఖల వెబ్సైట్లో తప్పనిసరిగా పొందుపరచాలని సూచించింది.

ఆ అధికారుల పరిస్థితేంటో...

ఇటీవల పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఆదిలాబాద్ జిల్లా నుంచి ఇతర జిల్లాలకు బదిలీపై వెళ్లిన, ఇతర జిల్లాల నుంచి నల్లగొండ జిల్లాకు బదిలీపై వచ్చిన తహసీల్దార్లు, ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ అధికారులు తిరిగి తమ సొంత ప్రాంతాలకు వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఎన్నికల నిర్వహణ కోసమే ప్రభుత్వం తమను బదిలీ చేసినందున తిరిగి పాత పోస్టింగ్ చోటికే పంపించేలా చర్యలు ఉంటాయనే గంపెడాశతో ఉన్నారు. అయితే ఉద్యోగుల సాధారణ బదిలీలపై నిషేధం ఎత్తివేసిన ప్రభుత్వం వీరి విషయంలో ఇప్పటి వరకు ఎలాంటి స్పష్టతని ఇవ్వలేదు. వారిని తమ సొంత ప్రాంతాలకు బదిలీ చేస్తుందా.. లేక స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే వరకు కొనసాగిస్తుందా అనేది ప్రస్తుతం అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

తిష్ట వేసిన ఉద్యోగులకు స్థానాచలనం..!

నల్లగొండ జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో కొందరు అధికారులు సిబ్బంది ఎన్నో ఏళ్లుగా తిష్ట వేశారు. ప్రభుత్వం నిర్ణయం చాలామంది ఉద్యోగుల్లో సంతోషం నింపగా మరికొంతమంది ఉద్యోగుల్లో మాత్రం ఆందోళన రేకెత్తిస్తోంది. ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారుల బలంతో ఒకే చోట సంవత్సరాలుగా కీలకమైన పోస్టులలో ఉన్న ఉద్యోగులు ప్రభుత్వ నిర్ణయంతో బదిలీ కాక తప్పని పరిస్థితులు నెలకొన్నాయి. తమకున్న అధికార బలంతో ఎలాగైనా బదిలీల నుండి తప్పించుకోవాలని కొంతమంది ఉద్యోగులు ఇప్పటినుండే తమ ప్రయత్నాలను మొదలుపెట్టారు. దీంతో కొంత ఆందోళనలో ఉన్న ఉద్యోగులు పారదర్శకంగా బదిలీల ప్రక్రియను చేపట్టాలని కోరుతున్నారు. తిష్ట వేసిన వారందరికీ స్థానచలనం కలుగుతుందా.. లేక తమ పలుకుబడిని ఉపయోగించి తిరిగి ఇక్కడే కొనసాగుతారా అనేది వేచి చూడాలి. సుదీర్ఘకలంగా పనిచేస్తున్న వారిని మాత్రం విధిగా బదిలీ చేయాలని పలువురు కోరుతున్నారు. శాఖల వారీగా తిష్ట వేసిన అధికారుల వివరాలను తదుపరి సంచికలో చూద్దాం.

కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల



ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, డివైఎఫ్ఐ, ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో గురువారం నేరేడుచర్ల మండల కేంద్రంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను, డివైఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ఎడ్ల సైదులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు ఎస్కే ఇస్తియాక్ మాట్లాడుతూ ఇటీవల నీట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని, పీహెచ్డీ అడ్మిషన్ల కోసం ఇటీవల ఆమోదించిన తప్పనిసరి నెట్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని,పాఠశాలల మూసివేతను ఆపాలని కేంద్ర ప్రభుత్వ నిర్వహిస్తున్న పరీక్షల నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించాలని వారు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మచ్చ రవి, సుబ్బు, సతీష్, వై సాత్విక, అరుణి, అకిరా నందన్, వేదాంత్ పార్థు, జయంత్, ధృతి, నరేష్, భరత్ జయంత్ వివేక్ పాల్గొన్నారు.

బూర సైదులు మృతి తీరని లోటు

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని యర్రవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యుడు బూర సైదులు మృతి కుటుంబానికి తీరని లోటు అని పిఎసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు గురువారం అన్నారు. ఈ సందర్భంగా సైదులు భౌతికకాయాన్ని సంఘ అధ్యక్షులైన నలజాల శ్రీనివాసరావు పూలమాలతో నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.

సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

సంఘ సభ్యులు సహకార సంఘాల అభివృద్ధికి కృషి చేయాలి అని సహకార ఆడిట్ అధికారి జి శ్రీనివాస్ సీనియర్ ఇన్స్పెక్టర్ రవికుమార్‌లు అన్నారు. గురువారం మండల పరిధిలోని చిమిర్యాల గ్రామంలోని సహకార సంఘ కార్యాలయంలో అధ్యక్షులు కొత్త రఘుపతి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు హాజరై రైతులు సంఘ సభ్యుల అభిప్రాయాలు అడిగి తెలుసుకొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రజిని,ఏఈఓ ఝాన్సీ ఉపాధ్యక్షులు పత్తిపాక రామకృష్ణ, డైరెక్టర్లు ముంద్రా నరసింహారావు, వెంకటేశ్వర్లు, నాగభూషణం, కుమారి, రైతుల కొత్త బ్రహ్మయ్య, రామచంద్రారావు, శ్రీను పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించిన ఉదయశ్రీ

నవతెలంగాణ-నేరేడుచర్ల



త్రిబుల్ ఐటీ బాసరలో పత్తిపాటి ఉదయశ్రీ సీటు సాధించింది. మండల ంలోని పెంచికల్ దిన్నె గ్రామానికి చెందిన పత్తిపాటి ఉదయశ్రీ మార్చ్-2024 లో జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 9.7 శాతం GPA సాధించి,రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ట్రిపుల్ ఐటీ) బాసర నందు ఐదు సంవత్సరాల ఇంజనీరింగ్ ఇంటిగ్రేటెడ్ కోర్స్ నందు సీటు సాధించింది. ఈ సందర్భంగా ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించిన విద్యార్థినిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెంచికల్ దిన్నె ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు టి.రాఘవరెడ్డి, ఎల్ గోపయ్య, కె.ఆర్ శ్యాంసుందర్రావు, కె.యాదయ్య, ఎస్.అనిల్ కుమార్, కె.సైదులు, పాఠశాల సిబ్బంది వి నవీన్ కుమార్, ఎస్.కె.బాబా, నాగమణి, కోటమ్మ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మరియు సభ్యులు, తల్లిదండ్రులు, పలువురు గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం ఉంచి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపవలసిందిగా కోరారు.

ప్రత్యేకాధికారులకు సన్మానం

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

ఎంపీపీ, ఎంపీటీసీల పదవీకాలం ముగియంతో ప్రత్యేక అధికారులుగా జైపాల్ రెడ్డి, కృష్ణయ్య నియమితులయ్యారు. ప్రత్యేక అధికారులను తాజా మాజీ ఎంపీటీసీలు సన్మానించారు. ఐదు సంవత్సరాలు ప్రజలకు సేవ చేసే అవకాశం దొరకడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు దోనూరు శ్రావణి జైపాల్ రెడ్డి,వైస్ ఎంపీపీ ఆంగోతు రాజు నాయక్, ,దోటి జంగయ్య, శివరాత్రి కవితా సాగర్, ఈసం యాదయ్య, గడ్డం పెంటయ్య,నర్రి నరసింహ, మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి , కట్టెల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం ఆరోగ్య ప్రదాయం

నవతెలంగాణ-బొమ్మలరామారం

పిల్లలు బలిష్టంగా, చురుగ్గా ఉండి ఎత్తు పెరుగడానికి పోషక విలువలున్న ఆహారం ఎంతో ముఖ్యమని అంగన్వాడీ టీచర్ ఉమారాణి అన్నారు. మండలంలోని మర్యాల గ్రామంలో(1) అంగన్వాడి కేంద్రంలో గురువారం గ్రోత్ మేళ కార్యక్రమం నిర్వహించారు. పోషకాహారలోపం ఉంటే అనారోగ్యసమస్యలకు దారితీస్తాయని పోషకాహారంలో సమపాళ్లలో పిండి పదార్థాలు, మాంసకృతులు, కొవ్వు పదార్థాలు, విటమిన్స్, మినరల్స్ ఉండడంతో చిన్నారుల పెరుగుదలకు, అభివృద్ధికి తోడ్పడుతాయి అన్నారు. పిల్లలతో పాటు తల్లులు కూడా తమ బరువులను ప్రతి నెల చూసుకోవాలని తల్లిదండ్రులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెల్పర్ జయశ్రీ, పాఠశాల టీచర్ అషిత, పిల్లల తల్లిదండ్రులు శిరీష, సంధ్య, వీణ, నాగమణి, రాజు, శేఖర్, శేఖర్ పాల్గొన్నారు.

మండల ప్రత్యేకాధికారిగా విష్ణువర్ధన్ రెడ్డి

నవ తెలంగాణ భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండల ప్రజాపరిషత్ కార్యలయంలో ప్రత్యేక అధికారిగా జిల్లా పరిషత్ ఉపముఖ్య కార్యనిర్వాహణాధికారి డి విష్ణువర్ధన్ రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. వారికి స్థానిక ఎంపిడిఓ సిహెచ్ శ్రీనివాస్, ఎంపీ ఓ అనురాధ దేవి పూల బొకె అందజేసి, స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మండల ప్రత్యేకాధికారిగా శిరీష

నవతెలంగాణ-మునగాల



మండల ఎంపీపీ జడ్పిటిసి మరియు ఎంపిటిసిల పదవీకాలం ముగియటంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా పరిషత్ డిప్యూ టీ సీఈఓ గా విధులు నిర్వహిస్తున్న డి శిరీష నియమితులైయ్యా రు.గురువారం మండల ప్రజా పరి షత్ కార్యాలయంలో ఆమె బాధ్య తలు స్వీకరించారు.ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ మండలం లోని అన్ని శాఖల అధికారుల మరియు రాజకీయ నాయకుల ప్రజ ల సహకారంతో ప్రత్యేక అధికా రుల పాలనలో ప్రభుత్వ కార్యక్రమాలన్నిటిని ప్రజలకు అందజేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా మండలాన్ని అన్ని రంగాలలో ముందు ఉంచుతానని,విధి నిర్వ హణలో ప్రతి ఒక్కరూ తనకు సం పూర్ణ సహాయ సహకారాలు అం దించాలని ఆమె కోరారు.అనంత రం ఎంపీడీవో రమేష్ దీన్ దయా ల్, మాజీ ఎంపీపీ ఎలక బిందు న రేందర్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి దేశి రెడ్డి జ్యోతి స్టాలిన్ రెడ్డి, మాజీ వై స్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాప య్య ,మాజీ ఎంపిటిసిలు ,మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకు లు, మండల పరిషత్ కార్యాలయ ఉద్యోగులు ఆమెను అభినందిం చారు.

రైతు భరోసా పథకంపై ప్రజాభిప్రాయ సేకరణ

నవతెలంగాణ-చింతలపాలెం

రైతు భరోసా పథకంపై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారని సహకార సంఘం చైర్మన్ వేముల రంగాచారి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘంలో రైతుల కొరకు ప్రభుత్వం విడుదల చేయాల్సిన రైతు భరోసా పథకంపై ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం రైతులు మాట్లాడుతూ రైతు భరోసా పథకంలో రైతులకు 10 ఎకరాల వరకు రైతుబంధు ఇవ్వాలని, వీటితోపాటు రైతులకు సబ్సిడీ రూపంలో వ్యవసాయానికి సంబంధించిన సేంద్రియ ఎరువులు, వ్యవసాయ పనిముట్లను అందించాలని, అదేవిధంగా కౌలు రైతులను గుర్తించి వారిని ప్రభుత్వం ఆదుకోవాలని, పత్తి, మిరప పంటలకు మద్దతు ధర కల్పించాలని, భవిష్యత్తులో పంటలకు ప్రకృతి వల్ల నష్టం జరిగితే నష్టపరిహారం అందించాలని, పలువులు రైతులు తమ అభిప్రాయాలను తెలియజేయడం జరిగినది. తదనంతరం ఉమ్మడి మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రైతుల అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలుపుతామకి అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా సహకార అధికారి పద్మ, అసిస్టెంట్ రిజిస్టర్ అంజయ్య, మేళ్లచెరువు ఎన్డిసిబి బ్రాంచ్ మేనేజర్ మహిమునుద్దీన్, సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

బాసర త్రిబుల్ ఐటీ ఫలితాల్లో మెరిసిన ఆణిముత్యాలు



నవతెలంగాణ- చింతపల్లి

మండలంలోని వెంకటేశ్వర నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన రాగిపని హర్షిత , సురిగి సింధు ఎన్సీసీ కోటలో అడ్మిషన్ పొంది పదవ తరగతి ఫలితాల్లో 9.8 శాతం తో ఉత్తీర్ణత సాధించారని పాఠశాల గెజిటెడ్ హెచ్ఎం అడపాల వాణి అన్నారు. గురువారం పాఠశాలలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థి విద్యార్థులైన బాల బాలికలు ఎంతో కష్టపడి చదివి మండలంలోని మొదటి స్థానంలో స్కూలు ఘనతను చాటారని వారన్నారు.పొందారు. 2013 లో బి.రవి కుమార్ ఆధ్వర్యంలో పాఠశాలలో ప్రారంభించబడిన ఎన్సీసీ రెహనా మేడం కృషి ఫలితంగా విజయం సాధించారు. వీరిని వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాణీ మేడం , ఇన్చార్జి ఉపాధ్యాయులు కృష్ణవేణి పీఆర్టీయూ మండల అధ్యక్షులు సుధీర్, అభినందనలు తెలిపారు.

ఆదర్శ ప్రజాప్రతినిధిగా పుట్టపాక ఎంపీటీసీ

స్కూల్‌లో విద్యావాలంటీర్‌కు జీతంగా తన గౌరవ వేతనం

తన నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు

సీపీఐ(ఎం) సహకారంతో విద్యా వైద్య సేవల్లో మంచి కృషి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



మండలంలోని పుట్టపాకకు చెందిన సీపీ ఐ (ఎం) ఎంపీటీసీ సభ్యులు మర్రి వసంతనర్సిరెడ్డి తన అయిదేండ్ల పదవీ కాలం ఆదర్శవంతంగా పూర్తి చేశారు.గ్రామ అభివృద్ధిలో భాగస్వామిగా ఉంటూనే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో విద్యా, వైద్య సేవలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ తన గౌరవ వేతనాన్ని సైతం ప్రైమరీ స్కూల్ లో విద్యా వాలంటీర్ కు జీతంగా అందజేసి ప్రత్యేకతను చాటుకున్నారు. 2019లో జరిగిన ఎంపీటీసీ ఎన్నికలలో పుట్టపాక నుండి టీఆర్ఎస్ మద్దతుతో కులమతాలకు అతీతంగా మెజారిటీ వర్గాల సహకారంతో సీపీ ఐ(ఎం) అభ్యర్థిగా యాదాద్రి జిల్లాలోనే అత్యధిక మెజరిటీ 652 ఓట్లతో గెలుపొందారు.ఈ ఐదు సంవత్సరాల కాలంలో అనేక సందర్భాల్లో తన ప్రత్యేకతను చాటుతూ ఆదర్శంగా నిలిచారు. ప్రభుత్వ అభివృద్ధి పనులతో పాటు తను చైర్మన్ గా ఏర్పాటు చేసిన ఎంఎన్అర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపట్టారు.గ్రామంలో విద్యా, వైద్య పరంగా ప్రజలకు ఉపయోగపడేల రాజకీయాలకు అతీతంగా అనేక కార్యక్రమాలు నిర్వహించారు.హైస్కూల్ లో హిందీ పండిట్ లేకపోవడంతో గుత్తా అమిత్ రెడ్డిని సంప్రదించి అయన సహకారంతో విద్యావాలంటీర్ ను ఏర్పాటు చేయించారు. ఆగస్టు 15 సందర్భంగా నిర్వహించే ఆటపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ఎంఎన్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అందజేస్తున్నారు. మర్రి నర్సిరెడ్డి స్మారక ట్రస్ట్ ఆధ్వర్యంలో అమరవీరుల వర్ధంతి సందర్భంగా ప్రతి యేటా రక్తదాన శిబిరాలు నిర్వహించి, నల్లగొండ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రికి అందచేస్తూ వస్తున్నారు.దీనివల్ల ఆపదలో నల్లగొండ అస్పత్రులకు వెళ్లే గ్రామస్తులకు ఉచితంగా రక్తమంద చేస్తున్నారు. దీనితో పాటు నల్లగొండకు వైద్య అవసరాలకి వెళ్లిన అనేక మందికి ప్రభుత్వ ఆస్పత్రితో పాటు, ప్రైవేటు ఆస్పత్రులలో డాక్టర్స్ తో మాట్లాడి మరియు విద్యార్థులకు హాస్టల్ సీట్లుతో పాటు, ఫీజుల తగ్గింపులకు కుటుంబసభ్యుల సహకారంతో సేవలు అందించారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహమతులు అందజేసి మహిళల సృజనాత్మక పెంపొందే విధంగా కృషి చేస్తున్నారు.గత మూడు సంవత్సరాలుగా వినాయకచవితి పండగ సందర్భంగా పర్యావరణహితమైన ఉచిత మట్టి గణపతిలను గ్రామ ప్రజలకు అందజేస్తున్నారు.కరోనా కష్టకాలంలో గ్రామ ఉప సర్పంచ్ వర్కాల చంద్రశేఖర్ చొరవతో ఫలు దఫాల్లో వివిధ స్వచ్ఛంధ సంస్థల సహకారంతో నిత్యావసర కిరాణా వస్తువులు బీపీ, షుగర్, కిడ్నీ పేషంట్స్ కు మెడిసిన్ ను మరియు కొంత మందికి నగదు రూపేణా గ్రామ ప్రజలకు రూ.పది లక్షల విలువైన సహాయం అందడంలోనూ ఎంపీటీసీగా తొడ్పాటు అందించారు. మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ బట్టోనిబావి, సాయిగొనిబావి దేవాలయాలకు అప్పటి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ద్వారా రెండు లక్షల చొప్పున అందజేశారు. అదేవిదంగా కట్టకిందిగూడెంకు మట్టి రోడ్డు, బట్టోనిబావికి పైపులైన్,దేవాలయాల అభివృద్ధి కోసం దాదాపు ఎనిమిది లక్షల రూపాయల నగదును కూడా అప్పటి మంత్రి హరీష్ రావు, ఎంఎల్ఏ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అందచేశారు. గ్రామ నల్గొండ లయన్స్ క్లబ్ అఫ్ ఐకాన్ సహకారముతో గ్రామానికి ఫ్రీజర్ బాక్సు తీసుకొచ్చి పరిమిత రుసుముతో ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. గ్రామ ముద్దుబిడ్డ, అప్పటి రాష్ట్ర పంచాయతీరాజ్ చీఫ్ ఇంజనీర్ గజం సీతారాములు ప్రత్యేక చొరవతో పాటు అప్పటి మంత్రి జగదీశ్వర్ రెడ్డి, ఏమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సహకారంతో గ్రామ సర్పంచ్ సామల భాస్కర్, ఉప సర్పంచ్ వర్కాల చంద్రశేఖర్ ఆద్వర్యంలో రూ. 3.30 కోట్ల నిధులతో గ్రామంలో ప్రధాన సీసీ రోడ్లను, డ్రైనేజీలను నిర్మించడంలోనూ కీలకంగా వ్యవహారించారు. స్వంత నిధులతో పాటు, తన ప్రత్యేక చొరవతో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్ కోటా నుంచి రూ.10 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టారు.మొదటి నుండి నమ్మిన సిద్ధాంతాలకు,పార్టీ నియమావళికి ఎల్లవేళలా కట్టుబడి ఉన్నారు.కొత్తగా ఎంపిటిసిగా గెలిచిన సందర్భంలో ఎంపిపి ఎన్నికల క్యాంపు రాజకీయాలను కాదని స్వతహాగా నిలిచి,మిత్రపక్షం ధర్మాన్ని పాటించారు.స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో డబ్బు ప్రలోభాలకు ఆశచూపినా పార్టీ ఆదేశానుసారం ఓటుకు దూరంగా ఉన్నారు.మునుగోడు ఉపఎన్నికల సందర్భంలోనూ అనేక మంది స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ప్రలోభాలకు ఆశపడి పార్టీలు మారినా స్వంత పార్టీ మద్దతు పలికిన పక్షాన్నే నిలిచారు.ఇటీవల జరిగిన నారాయణపురం ఎంపీపీ అవిశ్వాస తీర్మానంలో కూడా ఇటు అధికార, అటు ప్రతిపక్షపార్టీల పెద్దల ఒత్తిళ్లకు తలొగ్గలేదు. ఇతర ప్రలోభాలతో పాటు ఎంపీపీ పదవి సైతం ఇస్తామని ఆశ చూపినా ఇరుపక్షాల్లో ఎవ్వరి క్యాంపులకు వెళ్లకుండా తటస్థంగా నిలిచి పార్టీ పట్ల నిబద్ధతను, వ్యక్తిగత విలువలను కాపాడారు.గ్రామ పరిసరాల్లో నిర్మితమవుతున్న ఫార్మా కంపెనీకి వ్యతిరేకంగా ఆందోళనల్లో పాల్గొన్నారు. గ్రామ సమస్యలపై జరిగే గ్రామ పంచాయతీ పాలకవర్గ సమావేశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యారు మండల పరిషత్ సమావేశాల్లో ఎంపీపీ తరువాత 95 శాతం పైగా హాజరైన ఎంపిటిసిగా తన భాధ్యత పట్ల నిబద్ధతను చూపారు. ఇలా తన పదవి కాలం మొత్తం ఒక మహిళగా, అధికారపార్టీల లాంటి అండ లేకున్నా తనకున్న పరిమిత శక్తిలోనే గ్రామ అభివృద్ధిలోనూ, ప్రజాసేవల్లోనూ ముఖ్యంగా విద్యా వైద్య అవసరాలకి తగిన సహకారం అందించి, వ్యక్తిగత విలువలను పాటిస్తూ, నమ్మిన పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పుట్టపాక ఎంపిటిసి మర్రి వసంత నర్సిరెడ్డి గారు ఆదర్శంగా నిలిచారు.

'ప్రజాధనం వృథా చేయొద్దు'

రామన్నపేట:ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజా ధనాన్ని వృథా చేయొద్దని, ఎన్ని ఎకరాల భూమి సాగు చేస్తే అంత భూమికి రైతు భరోసా ఇవ్వాలని, సాగుకు ఉపయోగం కానీ భూములకు, సాగు చెయ్యని భూములకు రైతు భరోసా ఇవ్వద్దని, 10 ఎకరాలలో రైతులకి రైతు భరోసా వర్తింపజేయాలని పలు రైతులు సూచించారు. బుధవారం స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రత్యేక సర్వసభ సమావేశం ద్వారా రైతుల అభిప్రాయాలు, సూచనలను సేకరించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బండ శ్రీనివాస్ రెడ్డి, బిజెపి పార్టీ జిల్లా నాయకులు కన్నె కంటి వెంకటేశ్వర చారి, పలు రైతులు మాట్లాడారు. ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని జిల్లా ఏడీఈ భూక్య ఈ సందర్భంగా తెలిపారు. పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీఈఓ జంగారెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, డైరెక్టర్లు పిట్ట రామిరెడ్డి కొమ్ము అంజమ్మ, కల్లూరి సైదమ్మ, కొండల్ రెడ్డి, నాగు అంజయ్య, నక్క యాదయ్య, ఎంపీటీసీ ఎండీ రెహాన్, నాయకులు నల్ల వెంకటరెడ్డి, బండ దామోదర్ రెడ్డి, గుత్త నరసింహారెడ్డి, గోదాస్ పృథ్వీరాజ్, బొక్క పురుషోత్తం రెడ్డి, కల్లూరి నగేష్, అంబటి మల్లారెడ్డి, బర్ల స్వామి, బోయిని ఆనంద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేరాల పట్ల కఠినంగా వ్యవహరించాలి

ఎస్పీ శరత్ చంద్ర పవర్

నవ తెలంగాణ-నార్కట్ పల్లి

సమాజంలో శాంతిభద్రత లు కాపాడడం కోసం నేరాల పట్ల కఠినంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్. పేర్కొన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ ను నల్లగొండ డి.ఎస్.పి శివరాం రడ్డి తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందస్తుగా స్థానిక ఎస్సై నర్రా అంతిరెడ్డి గోరవందనం అందజేశారు. అనంతరం స్టేషన్ లో నమోదైన కేసుల వివరాలు, ఫైళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది విడుదల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మండల పరిధిలోని అమ్మనబోలు ఇసుక విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సిబ్బందికి సూచించారు. చెరువుగట్టు గ్రామంలో ప్రతినెల జరిగే. అమావాస్య వేడుకలకు హాజరయ్యే భక్తులకు ఇబ్బందులు కాకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు.. ఈ కార్యక్రమంలో సిఐ కే నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ పిల్లి వెంకటయ్య మృతి బాధాకరం: మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ మండలం ఇద్దంపల్లి మాజీ ఎంపీటీసీ పిల్లి వెంకటయ్య మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం ఇద్దంపల్లి గ్రామంలో వెంకటయ్య మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే పరామర్శించి, వెంకటయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.వెంకటయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,మల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నూతనగాంటి రఘు, జంగా చారి, అనిత రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, కొండల్ రెడ్డి,దస్రు నాయక్,ఇద్దయ్య రేణుగౌడ్,విష్ణు,ఉదయ్,తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో సమస్యలను వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ప్రజావాణిలో వచ్చిన వినతుల ఆధారంగా సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) మాజీ 20వ వార్డు కౌన్సిలర్ ఎండి. సలీం అన్నారు. గురువారం నల్లగొండ పట్టణ కేంద్రంలో ఉన్న 20వ వార్డు పెద్ద బండలోని అంబేద్కర్ భవనంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని వార్డు సమస్యల పై వార్డు ఇంచార్జ్ చిక్కుల శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి సందర్భంగా వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరారు. కలెక్టర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజావాణి కార్యక్రమాన్ని కిందిస్థాయి అధికారులు నిర్లక్ష్యంగా చేస్తున్నారన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులను నివారించాలని కోరారు. ఈ ప్రజావాణి కార్యక్రమం గురించి వార్డులో టామ్ టామ్ వేయించకుండా కార్యక్రమానికి వచ్చిన అధికారులపై కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కమిటీ సభ్యులు గాదే నరసింహ, పాత లింగయ్య, మన్య శంకరయ్య తెలకపల్లి శీను, బిక్షపతి, కొత్త అశోక్, దానయ్య పాల్గొన్నారు.

డబుల్ రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలి

నవతెలంగాణ-హుజూర్ నగర్

రూ.20 కోట్లతో మంజూరు చేయబడిన లింగగిరి యాతవాకిళ్ళ రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలని జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు. గురువారం ఆయన పనులను పరిశీలించారు అనంతరం మాట్లాడుతూ డబల్ రోడ్డు నిర్మాణం పనులు త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలన్నారు. 66 లక్షలతో చేపట్టిన శ్రీనివాసపురం బ్రిడ్జి పనులను 96 లక్షలతో చేపట్టిన చివరి దశలో ఉన్న అమరవరం బ్రిడ్జి పనులను జాప్యం లేకుండా ఆర్ అండ్ బి అధికారులు పూర్తయ్యే విధంగా చూడాలన్నారు. అదేవిధంగా అంజలిపురం కొత్త తండా రోడ్డు విస్తరణ పనులను చేపట్టాలన్నారు. వర్షాకాలం వస్తునందున వాహనదారులకు రైతులకు రైతు కూలీలకు ఇబ్బందులు లేకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలని ఆయన అధికారులను కోరారు

అసౌకర్యాలకు నిలయంగా గురుకుల పాఠశాలలు

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

అసౌకర్యాలకు నిలయంగా గురుకుల పాఠశాలలు,కళాశాలలు మారాయని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ వీరబోయిన లింగయ్య అన్నారు. సూర్యాపేట మండల పరిధిలోని బాలేంలా గ్రామంలో సోషల్ వెల్ఫేర్ కళాశాల, స్కూలు ప్రిన్సిపాల్ విద్యార్థులకు సరైన సౌకర్యాలు అందించకపోవడంలో విఫలమయ్యారని, ఆహారం బాగాలేదని, నాసిరకం కూరగాయలు వాడుతున్నారని విద్యార్థులు తెలపడంతో వారిని వేధింపులకు గురిచేస్తున్న ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని కోరారు. తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి గురుకుల పాఠశాలలకు, తక్షణమే సౌకర్యాలు కల్పించాలని విద్యార్థి సంఘాలు మద్దతు తెలిపాయి.

దొడ్డి కొమరయ్య ఆశయాలను సాధిస్తాం

నవ తెలంగాణ-నార్కట్‌పల్లి

సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య ఆశయాలను సాధిస్తాం. అని మండల కార్యదర్శి చెరుకు పెద్దులు పేర్కొన్నారు.మండల కేంద్రంలోని నర్ర రాఘవరెడ్డి స్మారక భవనంలో తెలంగాణ. సాయుధ పోరాట తొలి అమరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతిని సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. .ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి మండల కమిటీ సభ్యులు చింతపల్లి బయన్న, ఆమనగంటి, ఐలయ్య, దండు రవి,అర్థం శీను తదితరులు పాల్గొన్నారు .

మున్సిపాలిటీ అభివృద్ధి పనులపై మంత్రి ఉత్తమ్ సమీక్ష

నవతెలంగాణ-నేరేడుచర్ల

మున్సిపాలిటీ అభివృద్ధి పనులపై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గురువారం సాయంత్రం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు మరియు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరేడుచర్ల మున్సిపాలిటీ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో మునిసిపాలిటీలోని రోడ్డు వెడల్పు లో భాగంగా చేయాల్సిన పనులు అసంపూర్తిగా చేశారని ముఖ్యంగా మున్సిపాలిటీ వెళ్లేదారి మరియు



రాంపురం రోడ్డులో రోడ్డు పక్కన కంకర తేలి వాహనదారులకు ఇబ్బందుల గురవుతున్నారని ఆయన దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆయా శాఖల అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ వద్ద గల ఆటోనగర్లోప్రభుత్వ స్థలాన్ని నిరుపేదలకు ఇళ్ల స్థలాలుగా ఇవ్వాలని గతంలో ఉత్తంకుమార్ రెడ్డి ఎంపీగా ఉన్నప్పుడు ఈ విషయం ఆయన దృష్టికి తీసుకురాగా కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఆటో నగర్ లోని భూములు నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇస్తామని ఆయన వాగ్దానం చేసిన విషయాన్ని,సిపిఎం పార్టీ కౌన్సిలర్ కొదమ గుండ్ల సరిత గుర్తు చేశారు. స్పందించిన మంత్రి నిరుపేదలకు ఇండ్ల స్థలాలకు కొంత భూమి కేటాయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ వైస్ చైర్మన్ అలక సరిత, వెంకటరెడ్డి, సందీప్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ఆర్‌సీఓను సస్పెండ్ చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు

నవతెలంగాణ-మోత్కూర్



మెనూ ప్రకారం అమలు కానీ, కాంట్రాక్టులతో విద్యార్థులకు పౌష్టికాహారం అందలేకపోతుందని విద్యార్థుల జీవితాలతో ఆడుతున్న ఆర్సిఓ, ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు అన్నారు గురువారం మోత్కూర్ పట్టణంలో ఉన్న ఎస్సీ బాలుర గురుకుల హాస్టల్ ను అయన సందర్శించారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు మాట్లాడుతూ వాన వస్తే వలవల, గాలొస్తే గలగల అన్నట్లు గురుకులాల పరిస్థితి, సమస్యలతో ప్రారంభమైన, ఇబ్బందులు నడుమ సాగుతున్న విద్యాభ్యాసం, సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు చదువుకోవడానికి బెంచీలు లేక,గురుకులలో 400 మంది విద్యార్థులు చదువుతున్నారు, విద్యార్థులకు తరగతి గదిలో బెంచీలు లేక నేల మీద కూర్చొని విద్యాభిస్తున్నారని ,కాంట్రాక్టులతో సరైన పోషకాహారం అందించలేకపోతున్నారని అన్నారు, విద్యార్థుల జీవితాలతో ఆడుతున్న కాంట్రాక్టులను చర్యలు తీసుకోవాలని ,ప్రిన్సిపాల్‌ను ఆర్సిఓను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. ఇదే ఆర్సిఓ గత ఐదు నెలల కిందట భువనగిరిలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకులాల్లో మహేష్ అనే విద్యార్థి ఫుడ్ పాయిజన్ వల్ల చనిపోవడం జరిగిందని,విద్యార్థుల జీవితాలతో చెలగాట ఆడుతున్న ఆర్సిఓను సస్పెండ్ చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాం మని లేని యెడల రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు వంశి, వరుణ్ పాల్గొన్నారు.

ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



రాష్ట్రంలో ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యం ఇచ్చి, ప్రతి పేదవాడికి వైద్యం అందు బాటులో తేవాలని లక్ష్యంతో ఆరోగ్యశ్రీని రూ.5లక్షల నుంచి 10లక్షలకు పెంచామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వైద్య అధికారులకు ఘనంగా సన్మానించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మౌలిక వసతులు కోసం రూ. 25.00 వ్యయంతో నిర్మించనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు పనులకు శంకుస్థాపన చేశారు.. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ ఓ కళ్యాణ్ చక్రవర్తి, ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి గౌడ్, వైద్య అధికారులు, వేణుగోపాలరావు, డాక్టర్ అరుంధతి, రామకృష్ణ, బడుగు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలనలో భాగస్వాములు కావాలి

ప్రత్యేక అధికారి.. వెంకయ్య

నవతెలంగాణ-పెద్దవూర

ప్రజాపాలనలో ప్రజలు భాగస్వాములు కావాలని మండలం ప్రత్యేక అధికారి వెంకయ్య అన్నారు. గురువారం మండలం లో వివిధ గ్రామ పంచాయతీ లలో ఏర్పాటు చేసిన పజాపాలన పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాను సారం జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోప్రతి గ్రామ పంచాయతీ లో ప్రజాపాలనలో లబ్ధిదారులనుంచి ఆర్జీలు స్వేకరించామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరోజ పావని, ఇంచార్జి సీడీపీఓ సువర్ణ, మండల వైద్యాధికారి నగేష్,ఏఓ సందీప్,పెద్దవూర గెజిటెడ్ హెచ్ ఎం తరి రాము, కార్యదర్శులు డాకు నాయక్, విజయ్ కుమార్, రవీందర్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, ముంతాజ్, లక్ష్మి,అనూష,దశ్రు, బాలరాజు,ఎఈఓ ఆంజనేయులు, రాము, మధుకర్, సీతార, తనూజా,ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, గోపాల మిత్రలు పాల్గొన్నారు.

పాల కేంద్రం ఎన్నికలు నిర్వహించాలని ధర్నా

నవతెలంగాన-చిట్యాలటౌన్

చిట్యాల మండలం వనిపాకల గ్రామంలోని పాల ఉత్పత్తి దారుల పరస్పర సహకార సంఘానికి ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన పాడి రైతులు పలువురు కాంగ్రెస్ నాయకులు గురువారం చిట్యాల లోని పాలకేంద్రం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. పాల కేంద్రానికి సకాలంలో ఎన్నికలు నిర్వహించడం లేదని సభ్యుల, ఓటర్ల వివరాలు ఇవ్వడంలేదని ఈ సందర్భంగా పలువురు ఆరోపించారు. అనంతరం చిట్యాల పాలకేంద్రం మేనేజర్ చెన్నారెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. దీంతో స్పందించిన మేనేజర్ మరొక 24 గంటల్లో పాల కేంద్రానికి సంబంధించిన ఎన్నికలు సంబంధించిన సమాచారాన్ని అందజేస్తానని హామీనివ్వడంతో వారు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామస్తులు కొన్ రెడ్డి మహిపాల్ రెడ్డి, ఏళ్ల వెంకటరెడ్డి, కట్టంగూరి మల్లేష్, బట్టు ఐలేష్, కంబాలపల్లి కొమరయ్య, మేడి కృష్ణ పాల్గొన్నారు.

విద్యారంగాన్ని బీజేపీ ప్రభుత్వం భ్రష్టు పట్టించింది



నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

దేశంలో బీజేపీ ప్రభుత్వం నీట్ పేపర్ లీకేజీ చేసి విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటూ.. విద్యారంగాన్ని భ్రష్టుపట్టించిందని ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు అన్నారు. గురువారం దేశవ్యాప్త విద్యాసంస్థల బందును స్వచ్ఛందంగా జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో నీట్ పేపర్ లీకేజీ జరిగి నెల రోజులు అవుతున్న దేశ ప్రధాని ఈ విషయంపై ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. పోటీ పరీక్షలు అంటే నమ్మకం లేకపోయిందని అంగట్లో సర్కుగా విద్యను వ్యాపారమయం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతల శివ, రాష్ట్ర కమిటీ సభ్యురాలు కుక్కుట్ల శివాని, జిల్లా సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శి వినయ్, మసూద్ నాయకులు ఈర్ల కార్తీక్ ఎండి నేహాల్ సతీష్ మున్నా అస్సాద్, అబ్దుల్ ,జలీల్, బన్నీ పాల్గొన్నారు.

మోటకొండూర్: విద్యాసంఘాల కమిటీల పిలుపుమేరకు మోటకొండూరు మండల కేంద్రంతో పాటు మండలంలో ఉన్న వివిధ గ్రామాల్లో గురువారం విద్యాసంస్థలు బంద్ నిర్వహించారు. ఎన్ఎస్‌యూఐ జిల్ల కార్యదర్శి రేగు రమేష్, మరియు ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు బీరకాయల మధు సంయుక్తంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇప్ప మహేష్ బీరకాయల కిరణ్, గడ్డం మహేష్, దేవరకొండ కార్తీక్, వీర్లమని, మత్స్యగిరి, లెనిన్ గౌడ్, నరసింహ, దినేషు శ్రీశైలం, వినయ్ కుమార్, ప్రదీప్, సోహెల్, శివ ప్రసాద్, గిరి, శివ, రాము, శ్రవణ్, ఉదయ్, వెంకట్, సందీప్, శ్రీధర్, శివ, అజయ్, నందు, భాను, హరీష్, ఉదయ్ పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎం): నీట్ పరీక్షలో జరిగిన అవకతవకులను నిరసిస్తూ చేపట్టిన విద్యాసంస్థల బంద్‌లో భాగంగా గురువారం ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యుఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలను బందును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు సూదగాని కమల్ కార్యదర్శి వడ్లకొండ రితీష్ ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు లోడి మహేష్ నాయకులు యాస సుభాష్, గడ్డం హరీష్, చేపూరి సాయి సోమేశ్, దిగోజు భరత్, ఎలిమినేటి సాయి తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : దేశవ్యాప్త విద్యాసంస్థల బందులో భాగంగా వలిగొండ మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల ప్రైవేటు పాఠశాలలో గురువారం ఎస్ఎఫ్ఐ బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు వెల్లంకి మహేష్ మాట్లాడారు. బందులో భాగంగా పులిగిల్ల, గోకారం, అరూరు, సంగెం గ్రామాలలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్ ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు ఎండి ఫర్దీన్ పట్టణ అధ్యక్షులు మైసోల్ల నరేందర్,మండల సహాయ కార్యదర్శి వేములకొండ వంశీ చెరుక సుదర్శన్ యాసోబు ఏఐఎస్ఎఫ్ మండల కన్వీనర్ బైకాని గణేష్, ఏఐవైఎఫ్.. ఏఐఎస్ఎఫ్ నాయకులు మేడి దేవేందర్, సంగి కృష్ణ, అనిల్ రెడ్డి, మహేష్ పాల్గొన్నారు .

యాదగిరిగుట్ట : నీట్ పేపర్ లీకేజిని నిరసిస్తూ నీట్ ఎగ్జాం రద్దుచేసి మళ్లీ నిర్వహించాలని కోరుతూ దేశవ్యాప్తంగా విద్యార్థి యువజన సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపుమేరకు యాదగిరిగుట్టలో అఖిల భారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్ మాట్లాడుతూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టిఎ) జూన్4న నీట్ ఫలితాలను ప్రకటించిందని ఈ ఫలితాలలో 67 మంది విద్యార్థులు 720 కి 720 మార్కులు పొందారని ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఇలా అగ్రస్థానంలో నిలిచారన్న దానిపై వివాదం నెలకొందని వారు అన్నారు..ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు కంబాల వెంకటేష్ ఏఐవైఎఫ్ నాయకులు అనంతుల నరసింహ,కంబాల నరసింహ,సంగి అరవింద్ పాల్గొన్నారు.